నిర్భయవార్త తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA
Digital Editions
www.nirbhayavaartha.in
https://nirbhayavaartha.in

# నిర్భయవార్త
తెలుగు దినపత్రిక
NIRBHAYA VARTHA TELUGU DAILY








సంపుటి : 13 సంచిక : 77 రంగారెడ్డి మంగళవారం 14 జులై 2026 ఎడిటర్ : బవనారి రవికుమార్ 14-07-2026 Tuesday పేజీలు : 8 వెల : రూ॥ 1-00

Circulated To: Hyderabad-Rangareddy-Nizamabad-Warangal-Mulugu-Yadadri-Nalgonda-Karimnagar-Khammam-Medak-Sangareddy- Siddipet-Medchal-Jagityal-Vemulawada


## జాతీయ స్థాయి నిపుణుల అనుమతుల మేరకే
# ప్రాజెక్టు పున నిర్మాణ పనులు



ములుగు:
నిర్భయవార్త ప్రతినిధి :
బిఆర్ఎస్ హయాంలో నిర్మించిన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల పునర్నిర్మాణ పనులను కేంద్ర జల నిపుణుల కమిటీ సూచించిన మేరకు పనులు చేపడతామని, వచ్చే వేసవి నాటికి అన్ని ప్రాజెక్టుల పనులను పూర్తిచేసి రాష్ట్రంలో సాగునీరు, త్రాగునీరు సమస్య పరిష్కరిస్తామని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. **(మిగతా 3లో..)**

# నేడు హస్తినకు సీఎం రేవంత్ రెడ్డి..
## నామినేటెడ్ పదవులపై ఏఐసీసీ పెద్దలతో భేటీ..?

హైదరాబాద్, నిర్భయవార్త ప్రతినిధి :
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఢిల్లీ పర్యటనకు బయలుదేరనున్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన కీలక ప్రాజెక్టుల పర్మీషన్లు, నిధుల సాధనతో పాటు పార్టీ అంతర్గత వ్యవహారాలపై చర్చించేందుకు ఈ పర్యటన ఖరారైంది. ఢిల్లీ పర్యటనలో ప్రధానంగా రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టుల అంశం చర్చకు రానున్నట్లుగా తెలుస్తోంది. గోదావరి, కృష్ణా బేసిన్లలోని పెండింగ్ ప్రాజెక్టుల క్లియరెన్స్‌లు, కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అంతరాష్ట్ర జల వివాదాలపై కేంద్ర పెద్దలతో సీఎం ప్రత్యేకంగా భేటీ కానున్నారు. అదేవిధంగా హైదరాబాద్ మెట్రో రైల్ రెండో దశ విస్తరణ అంశంపై కూడా సీఎం స్పెషల్ ఫోకస్ పెట్టరు. ఈ మేరకు కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ పెద్దలను కలిసి మెట్రో ప్రాజెక్టుకు సంబంధించిన కేంద్ర వాటా నిధులు, అనుమతులను త్వరితగతిన మంజూరు చేయాలని కోరనున్నారు. ముఖ్యంగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీ, ఫ్యూచర్ సిటీ మెట్రో లైన్ల ప్రతిపాదనలను కేంద్రం



ముందు పెట్టనున్నారు.

**నామినేటెడ్ పదవులపై AICC పెద్దలతో భేటీ**

సీఎం రేవంత్ రెడ్డి పర్యటన రాజకీయ ప్రాధాన్యత కూడా సంతరించుకుంది. **(మిగతా 3లో..)**

# పిల్లల చదువు, ఆరోగ్యం దెబ్బతినొద్దంటే ఆ మాత్ర కంపల్సరీ

## పంపిణీలో మంత్రి దామోదర్



నిర్భయవార్త ప్రతినిధి, హైదరాబాద్:
పిల్లల్లో నులిపురుగుల (నట్టలు) సమస్యను నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ఆల్బెండజోల్ ట్యాబ్లెట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సోమవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజ్‌భవన్ స్కూల్ పిల్లలకు మంత్రి ట్యాబ్లెట్స్ పంపిణీ చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. 1 నుంచి 19 సంవత్సరాల వయస్సున్న పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పిల్లల్లో నులిపురుగులు ఉండడం వల్ల రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల మందగించడం, బరువు తగ్గడం వంటి సమస్యలు వస్తాయని తెలిపారు. ఈ సమస్యల కారణంగా చదువుపై పిల్లల శ్రద్ధ తగ్గిపోయే ప్రమాదం ఉంటుందని పేర్కొన్నారు. నులిపురుగులు బయటకు కనిపించకపోయినా పిల్లల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని, అందుకే ప్రతి చిన్నారికి ఆల్బెండజోల్ మాత్ర తప్పనిసరిగా వేయించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జరుగుతున్న ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు పూర్తి సహకారం అందించాలని కోరారు.

**రోగనిరోధక శక్తి పెరుగుదల.. చదువుపై ఏకాగ్రత..**

ఈ మాత్ర వల్ల నులి పురుగుల సమస్య తొలగిపోయి పిల్లల ఆరోగ్యం మెరుగుపడుతుందని, తిన్న ఆహారంలోని పోషకాలు శరీరానికి బాగా అందుతాయని, రోగనిరోధక శక్తి పెరుగుతుందని, చదువుపై ఏకాగ్రత, నేర్చుకునే సామర్థ్యం కూడా మెరుగుపడుతాయని వివరించారు. జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం మాత్రలు వేయడంతోనే ముగిసిపోదని మంత్రి పేర్కొన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, పరిశుభ్రమైన తాగునీరు ఉపయోగించడం, పండ్లు, కూరగాయలను శుభ్రంగా కడిగి తినడం వంటి మంచి అలవాట్లపై కూడా పిల్లలకు, వారి తల్లిదండ్రులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు. విద్యాశాఖ, మహిళా-శిశు సంక్షేమ శాఖల సమన్వయంతో ఆరోగ్య శాఖ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సున్న 96,81,855 మంది చిన్నారులు, విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు అందజేస్తున్నారు.

# విద్యా వ్యవస్థలో దోపిడీని అరికట్టాల్సిన సమయం వచ్చింది: రాహుల్ గాంధీ



దిల్లీ: నిర్భయవార్త ప్రతినిధి :భారత్‌లో విద్యా వ్యవస్థ మోసపూరితంగా మారిందని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ విమర్శించారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. విద్య పేరిట జరుగుతోన్న దోపిడీని నిలువరించాల్సిన సమయం ఆసన్నమైందని చెప్పారు. ప్రధాని మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. విద్యా వ్యవస్థలో అక్రమాలు జరుగుతున్నప్పటికీ.. ఆ ఇద్దరూ మౌనం వహించారని, జవాబుదారీతనం నుంచి తప్పుకొన్నారని ఆయన ఆరోపించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. "అవినీతి, అన్యాయం, పక్షపాత వైఖరి, నిజాయితీ లోపించడం... ఈ నాలుగు పదాలు నేను చెప్తున్నవి కాదు. దేశ వ్యాప్తంగా విద్యార్థులు విద్యా వ్యవస్థను ఉద్దేశించి వాడుతున్న పదాలు. భారత విద్యా వ్యవస్థ ఇప్పుడు మోసపూరితమైన, దోపిడీ యంత్రాంగంగా మారిపోయింది" అని రాహుల్ గాంధీ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్‌ను తీర్చిదిద్దాల్సిన విద్యా వ్యవస్థ.. కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెట్టేస్తోందని విమర్శించారు. విద్యా వ్యవస్థలోని అవినీతి వల్లే పేపర్ లీకేజీ మాఫియా పురుడు పోసుకుందని, లక్షల మంది విద్యార్థులు ఏళ్లపాటు పడుతున్న కష్టాన్ని ఒక్క దెబ్బతో దోచేస్తోందని అన్నారు. తప్పు చేసిన సంస్థలకు టెండర్లు, అధికారులకు ప్రమోషన్లు వస్తున్నాయి గానీ, శిక్ష మాత్రం.. తమ కలలను సాధించుకోలేక, ఒంటరిగా మిగిలిపోతున్న విద్యార్థులకు పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ, విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ఇవన్నీ తెలిసినా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆక్షేపించారు. జరిగిందేదో జరిగిపోయిందని, ఇప్పుడైనా విద్యా వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చేందుకు తనతోపాటు అడుగేయాలని రాహుల్ గాంధీ పిలుపునిచ్చారు. దేశ విద్యా వ్యవస్థలోని సమస్యల పరిష్కారానికి విద్యార్థుల స్వరాన్ని ప్రభుత్వానికి చేరవేసే లక్ష్యంతో రాహుల్ గాంధీ 'ఛాత్రోం కీ గూంజ్' పేరిట సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టిన సంగతి తెలిసిందే.

# యునాని వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి
### : మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశం



నిర్భయవార్త ప్రతినిధి, హైదరాబాద్:
రాష్ట్రంలో యునాని వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేసి, వారికి అత్యంత నాణ్యమైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. సెక్రటేరి యట్‌లో సోమవారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయుష్ శాఖ పనితీరు, నిజామియా టిబ్బీ హాస్పిటల్‌లో అందుతున్న వైద్య సేవలు, మౌలిక వసతులు, నిర్మాణ పనులు మరియు భవిష్యత్ కార్యాచరణపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. **(మిగతా 3లో..)**

# పోలవరం-బనకచర్లకు తెరచాటు సహకారం..
### సీఎం రేవంత్ రెడ్డిపై కవిత సంచలన ట్వీట్

నిర్భయవార్త ప్రతినిధి, హైదరాబాద్:



ఏపీ సర్కార్ నిర్మించ తలపెట్టిన పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో సీఎం రేవంత్ రెడ్డి వైఖరి, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తప్పుబ డుతూ టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా సోమవారం తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఈ ప్రాజెక్టుపై తాజాగా సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ప్రస్తావిస్తూ ఆమె ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

**ఏపీతో ములాఖత్ రాజకీయాలు..**

గోదావరి నదిలో తెలంగాణకు ఉన్న చట్టబద్ధమైన హక్కులను కాలరాసేలా ఏపీ ప్రభుత్వం పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టును చేపడుతుంటే, రేవంత్ రెడ్డి **(మిగతా 3లో..)**

# సింగరేణిలో దుస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లే: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



నిర్భయవార్త ప్రతినిధి, భద్రాద్రి కొత్తగూడెం:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సోమవారం నిర్వహించిన బీజేపీ 'సింగరేణి భరోసా యాత్ర'లో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. సింగరేణి సంస్థ అభివృద్ధి విషయంలో కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రస్తావిస్తూ.. గత ప్రభుత్వాల వైఖరిపై మండిపడ్డారు. కాంగ్రెస్ హయాంలో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రభుత్వ కాలంలో దేశంలో అతిపెద్ద బొగ్గు కుంభకోణం జరిగిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బొగ్గు గనుల కేటాయింపులను సుప్రీంకోర్టు రద్దు చేసిందని, అనంతరం బొగ్గు గనుల కేటాయింపులు పారదర్శకంగా జరగాలని సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. **(మిగతా 3లో..)**

# నిర్భయవార్త

సంపాదకీయం

మంగళవారం 14 జులై 2026


## అంతా తిరకాసు వ్యవహారం!

"అత్యధిక సర్క్యులేషన్ గల దినపత్రిక"ను చేత్తో పుచ్చుకుని ఎప్పటిలాగే మా పక్కింటి రత్తయ్యగారు కాఫీ టైముకి వేంచేసేడు."ఏంటి సార్ విశేషాలు?" అని నేను కూడా ఎప్పటిలాగే కబుర్లు మొదలుపెట్టేను." మనం అర్జెంటుగా పొదుపు చర్యలు పాటించాలని ఢిల్లీ నుండి మోడీగారు, అమరావతి నుండి చంద్రబాబు గారు పిలుపిచ్చేరు." అన్నాడు రత్తయ్య."ఇప్పుడు పొదుపు పాటించాల్సినంత కొంపలు మునిగిపోయే పరిస్థితి ఏమొచ్చిందట?" అంటూ నా సతీమణి రెండు కప్పుల్తో కాఫీ పట్టుకొచ్చి అందిస్తూ అడిగింది.రత్తయ్య గారు ముందు కాఫీ కప్పుకేసి చూసి అది నిండుగానే ఉండడం చూసి రిలాక్సయ్యేడు. "ఆ పొదుపు గురించి ఆమెకి ఇంకా తెలియలేదు లెండి, రేపటి నుంచీ మొదలుపెడుతుంది" అని నేను అనేసరికి కాస్తంత బెంగ పెట్టుకున్నాడు."ఇంతకీ ఆ పొదుపు ఎందుకో చెప్పారు కాదు" అని ఆమె రెట్టించింది. దాంతో రత్తయ్యకి వివరణ ఇవ్వక తప్పలేదు.రూపాయి విలువ పడిపోతోందట. దానిక్కారణం మాత్రం మోడీ–చంద్రబాబు విధానాలు కారణం కాదట. అమెరికాతో కడు మూర్ఖంగా ఇరాన్ యుద్ధానికి తలపడడమేనట. అందువలన మనం దిగుమతి చేసుకునే ముడిచమురు ధర పెరిగిపోతోందట. ఇలా దిగుమతులు పెరిగిపోయి ఎగుమతులు తగ్గిపోయినందువలన రూపాయి మారకం విలువ పడిపోతోందట. దానిని ఆపాలంటే దిగుమతులను తగ్గించకపోయినా, ఎగుమతులను మాత్రం బాగా పెంచాలట. ఎగుమతులు పెరగాలంటే మనం వాటిని వాడడం తగ్గించేయాలట. అలా వాడకాలని తగ్గించేసి మనం నిజమైన దేశభక్తులమని రుజువు చేసుకోవాలట. అలా గనుక చేయకపోతే మనల్ని పాకిస్థాన్ ఏజంట్లుగానో, చైనా ఏజంట్లుగానో లెక్కగట్టే ముప్పు ఉందట. --ఇదీ రత్తయ్య గారి సందేశం.ఖాళీ చేసిన కాఫీ కప్పుల్ని లోపలికి తీసుకుపోతూ నా సతీమణి "బాగానే వుంది వరస! మొన్నటికి మొన్ననేమో ఎక్కువమంది పిల్లల్ని కనడమే నిజమైన దేశభక్తి అని చెప్పేరు, ఇవాళేమో ఖర్చులు తగ్గించేయాలంటున్నారు? ఈ గవర్నమెంటుది అంతా తిరకాసు వ్యవహారంలాగుందే !" అని రుసరుసలాడింది. రత్తయ్య గారు చల్లగా జారుకున్నాడు కాఫీ సేవనం ముగిసింది గనుక సంచీ పుచ్చుకుని రైతుబజారుకెళ్ళేను. కేజీ టమాటాలు రూ.32 అన్న బోర్డు ఉన్న దుకాణానికి వెళ్ళి అర కేజీ టమాటాలు తీసుకున్నాను. జేబులో పెద్ద నోట్లు ఉన్నాయి కాని చిల్లర కొంచెమే ఉంది. నేను ఫోన్ పే సదుపాయాన్ని వాడడం లేదు. నాకు దాని పాస్ వర్డ్ ఎప్పుడూ గుర్తుండదు. జేబులన్నీ తడిమి మొత్తానికి 15 రూపాయల చిల్లర ఉంటే టమాటాలు అమ్మిన ఆమెకి ఇచ్చేను. ఆమె లెక్కెట్టుకుని "ఉంకో రూపాయి నాకే ఒస్తాదండి" అంది. 'రేపొచ్చినప్పుడు ఇచ్చేస్తానులే అమ్మా" అన్నాను. ఆమె సరేనంది. నేను ఊరుకోవచ్చు కదా." అయినా రూపాయికి ఇప్పుడు పెద్ద విలువ లేదుటమ్మా. పేపర్లో రాసేరు" అన్నాను. అప్పుడామె "అదేటండి? మరి రూపాయి విలువ పడిపోతే అప్పుడు నా టమాటాల విలువ పెరగాలి కదా? అదెందుకు పడిపోయింది? మొన్న నలభైకి అమ్మేను. ఇవ్వేళ రూ.32కే అమ్మాలన్నారు. మీ మాటే నిజం అయితే ఇవ్వేళ రూ.50 కి అమ్మాల గదా?" అంది. నేను ఏం చెప్పాలో తోచక బుర్ర గోక్కుని "రేపు ఇచ్చేస్తాలే తల్లీ" అని బైట పడ్డాను. కాని ఆమె అడిగినదానికి నా దగ్గర సమాధానం లేదు.చిన్నప్పుడు నేర్చుకున్న చదువంతా ఒకలా ఉంది. కాని ఇప్పుడు మరోలా జరుగుతోంది. అప్పుడేమో 'డిమాండ్–సప్లై సూత్రం ప్రకారం ధరలు డిసైడ్ అవుతాయి' అని నేర్చుకున్నాను, కాని ఇప్పుడంతా తిరకాసుగా కనపడుతోంది. కరెన్సీ మార్కెట్ లో రూపాయి విలువ పడిపోయిందని చెప్పి పెట్రోలు, గ్యాస్ ధరలని పెంచీసేరు. మరి అదే లాజిక్ రైతులు పండించే పంటలకి కూడా వర్తిస్తుంది కదా? వాటికి కూడా రేట్లు పెరగాలి కదా? అవెందుకు పడిపోతున్నాయి సాయంత్రం ఇంటికి తిరిగొచ్చిన మా అబ్బాయితో ఇదే అన్నాను. " అదేంటి నాన్నా? రూపాయి విలువ పడిపోతే మరి నా జీతం పెరగాలి కదా? ఇప్పుడప్పుడే జీతాలు పెంచేది లేదని మా ఓనరు గట్టిగా చెప్పీసేడు. పైగా రేపటి నుంచీ రోజుకి 12 గంటలపాటు పని చేయాలట! అది కూడా ఇదే జీతానికి. ఏమిటీ అన్యాయం అనడిగితే చంద్రబాబు చెప్పేడు కదా అంటున్నాడు నాన్నా మా ఓనరు! అంతా తిరకాసులాగుంది" అని వాడు వాపోయాడు.ఆ సరికి వచ్చిన నా సతీమణి " ఇంతకన్నా తిరకాసు ఇంకోటుంది తెలుసా? ఇలా రైతులకి, వర్కర్లకి అందరికీ వడ్డించడంలో ఘనాపాఠీలైన వాళ్ళనే మనం తెలిసి తెలిసి మళ్ళీ మళ్ళీ వోట్లేసి మరీ గెలిపిస్తున్నాం చూడండి! అదీ మీరు తెలుసుకోవలసిన అసలు తిరకాసు వ్యవహారం" అని ఘాటుగా దులిపేసింది.అవును మరి! అదీ తిరకాసే కదా!

## జాతీయోద్యమ స్ఫూర్తితో సాహిత్యోద్యమం



బ్రిటీష్ పాలన అంతం కావాలని, దేశానికి స్వాతంత్ర్యం సాధించాలని జరిగిన పోరాటంతోపాటే దేశంలో భూస్వామ్య, జమీందారీ వ్యవస్థలకు వ్యతిరేకంగా రైతాంగం తిరుగుబాటు చేసింది. భూస్వాముల కబంధ హస్తాల నుంచి విముక్తి కోసం రైతులు సుదీర్ఘ పోరాటాలు సాగించారు. జమీందారీ వ్యతిరేక ఉద్యమాల్లో వేలాది మంది రైతులు ప్రాణ త్యాగాలు చేశారు. ఈ పోరాటాలకు కవులు, రచయితలు తమ రచనల ద్వారా అపూర్వమైన బలాన్ని చేకూర్చారు. బంకిం చంద్ర చటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం భారత స్వాతంత్ర్య సమరానికి శంఖారావంగా మారింది. యువతలో దేశభక్తిని, పోరాట స్ఫూర్తిని రగిలించింది. బ్రిటీష్ పాలన అంతమవడమే కాదు, దానికి అండగా నిలిచిన భూస్వామ్య, జమీందారీ వ్యవస్థలు కూడా రూపుమాపాలనే సంకల్పం ప్రజల్లో బలపడింది. తీవ్ర దోపిడీకి గురైన కౌలుదారీ రైతులు తమ హక్కుల పరిరక్షణకు చట్టాలు కావాలని ఉద్యమించారు. కందుకూరి వీరేశలింగం, గురజాడ అప్పారావు, రవీంద్రనాథ్ టాగూర్, సుబ్రమణ్య భారతి, సరోజినీ నాయుడు, భాగ్యరెడ్డి వర్మ, కుసుమ ధర్మన్న, గరిమెళ్ల సత్యనారాయణ, జాషువా, చిలకమర్తి లక్ష్మీనరసింహం, ఉన్నవ లక్ష్మీనారాయణ, సురవరం ప్రతాపరెడ్డి, హరీంద్రనాథ్ చటోపాధ్యాయ, సుద్దాల హనుమంతు, శ్రీశ్రీ, ఆరుద్ర, దాశరథి కృష్ణమాచార్యులు వంటి కవులు, రచయితలు స్వాతంత్ర్యోద్యమానికి ప్రాణం పోశారు. వారి రచనలు ప్రజల్లో చైతన్యాన్ని రగిలించి ఉద్యమంలో విస్తృత భాగస్వామ్యానికి దోహదపడ్డాయి. భాగ్యరెడ్డి వర్మ, కుసుమ ధర్మన్న, జాషువా, చిలకమర్తి లక్ష్మీనరసింహం, ఉన్నవ లక్ష్మీనారాయణ, సుంకర సత్యనారాయణ వంటి వారి సాహిత్యం, సామాజిక కృషి దళితులు, గిరిజనులు, అణగారిన వర్గాలను ఉద్యమంతో మరింత మమేకం చేశాయి. ఈ విధంగా స్వాతంత్ర్యోద్యమ సాహిత్యం ప్రజా చైతన్యాన్ని విస్తరించి, ఉద్యమాన్ని మరింత సుసంపన్నం చేసింది. స్వాతంత్ర్యానంతరం దేశ నిర్మాణంలోనూ సాహిత్యం కీలక పాత్ర పోషించింది. జాతీయోద్యమం సాధించిన విజయాల ఫలితంగా కొంతమేరకు భూమిలేని వారికి భూములు అందే పరిస్థితి ఏర్పడింది. కౌలుదారీ చట్టాలు రైతులకు అనుకూలంగా రూపొందించబడ్డాయి. చిన్న, సన్నకారు రైతులు నిలదొక్కుకునేందుకు సబ్సిడీలు, పరపతి సౌకర్యాలు అమలులోకి వచ్చాయి. నవభారత నిర్మాణానికి సాహిత్యం మరోసారి నడుంబిగించింది. ప్రేమ్‌చంద్, తాపీ ధర్మారావు, పింగళి లక్ష్మీకాంతం, ఆచార్య ఆత్రేయ, కొండేపూడి లక్ష్మీనారాయణ, పులుపుల శివయ్య, వేములపల్లి శ్రీకృష్ణ, అవంత్స సోమసుందర్, వాసిరెడ్డి సీతాదేవి, శెట్టి ఈశ్వరరావు తదితరులు తమ రచనల ద్వారా ప్రజాస్వామ్య, లౌకిక, అభ్యుదయ విలువలను బలోపేతం చేశారు. స్వేచ్ఛను సార్థకం చేసుకోవాలంటే జమీందారీ, భూస్వామ్య వ్యవస్థలు పూర్తిగా అంతరించాలనీ, కౌలుదారీ రైతులకు రక్షణ కల్పించే చట్టాలు రావాలనీ, వ్యవసాయాభివృద్ధికి ప్రభుత్వ మద్దతు, సబ్సిడీలు కొనసాగాలనీ వారు నొక్కిచెప్పారు. దేశం ఆర్థిక స్వావలంబన సాధించాలంటే ప్రభుత్వ రంగ పరిశ్రమలు బలోపేతం కావాలని, బ్యాంకులు, బీమా సంస్థలు వంటి కీలక రంగాలు ప్రజా ప్రయోజనాలకు సేవ చేయాలని ప్రతిపాదించారు. సాధించిన స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా నాటి రచయితలు సాహిత్యాన్ని సామాజిక మార్పుకు ఆయుధంగా మలిచారు. గ్రామీణ ప్రాంతాల్లో తిరిగి భూస్వామ్య ఆధిపత్యం పునరుద్ధరించ్బడకుండా ప్రజలను అప్రమత్తం చేస్తూ ప్రజాపక్ష సాహిత్యానికి బలమైన పునాదులు వేశారు.1991లో ప్రపంచీకరణ విధానాలు అమల్లోకి వచ్చిన తర్వాత జాతీయోద్యమ స్ఫూర్తితో రూపుదిద్దుకున్న సంక్షేమ రాజ్య భావన క్రమంగా బలహీనపడింది. ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే విధానాలు వేగం పుంజుకున్నాయి. ప్రజా సంక్షేమానికి బదులుగా మార్కెట్ ఆధారిత ఆర్థిక విధానాలకు ప్రాధాన్యం పెరిగింది. ఈ ప్రభావం సాహిత్య రంగంపైనా పడింది. మార్కెట్ విలువలను ప్రోత్సహించే ధోరణులు బలపడగా, ప్రజల జీవన సమస్యలను ప్రతిబింబించే అభ్యుదయ సాహిత్యం కొత్త సవాళ్లను ఎదుర్కొంది. 2014 తర్వాత మత ఆధారిత రాజకీయాలు మరింత బలపడటంతో ఈ మార్పులు వేగవంతమయ్యాయి. ఆర్థిక విధానాలు, సాంస్కృతిక విధానాలు పరస్పరం ఒకదానిని ఒకటి బలపరుస్తూ ప్రజా సంక్షేమ భావనను వెనక్కు నెట్టాయి. రైతాంగానికి సబ్సిడీలు, బ్యాంకు రుణాలు, గిట్టుబాటు ధరలు క్రమంగా తగ్గిపోయాయి. ప్రభుత్వ రంగ సంస్థలను బలహీనపరచడంతో సంక్షేమ కార్యక్రమాలు కోతలకు గురయ్యాయి. వ్యవసాయం, పరిశ్రమలు, ఉపాధి, విద్య వంటి రంగాల్లో ప్రభుత్వ బాధ్యత తగ్గి, ప్రైవేటీకరణ వేగం పెరిగింది. అభివృద్ధికి దోహదపడిన ప్రభుత్వ రంగాన్ని క్రమంగా నిర్వీర్యం చేస్తూనే, మార్కెట్ విధానాలను సమర్థించే సాంస్కృతిక ధోరణులను ముందుకు తెచ్చే ప్రయత్నాలు జరిగాయి. ఈ ప్రభావం సాహిత్య సృజనలోనూ కనిపించింది.ఈ పరిణామాల మధ్య సాహిత్యోద్యమం అనేక సవాళ్లను ఎదుర్కొంది. జాతీయోద్యమ కాలం నుంచి కొనసాగుతున్న అభ్యుదయ సాహిత్య సంప్రదాయంలో భిన్న ధోరణులు, విభజనలు చోటుచేసుకున్నాయి. అస్తిత్వవాద చర్చలు, కొత్త సామాజిక ప్రశ్నలు ముందుకు వచ్చినప్పటికీ ప్రజా జీవన సమస్యలను కేంద్రంగా చేసుకున్న సాహిత్య ప్రవాహం నిలిచిపోలేదు. తెలుగుగడ్డపై ఎన్ని ఆటంకాలు ఎదురైనా ప్రజల పక్షాన నిలిచే రచనా సంప్రదాయం కొనసాగుతూనే ఉంది. ఓల్గా, సినారె, గుంటూరు శేషేంద్ర శర్మ, రంగనాయకమ్మ, కళ్యాణరావు, బి.ఎస్. రాములు, కె.ఎన్.వై. పతంజలి, రావిశాస్త్రి, కొడవటిగంటి కుటుంబరావు, చాగంటి సోమయాజులు (చాసో), రాచకొండ విశ్వనాథ శాస్త్రి వంటి రచయితలు తమ తమ రచనల ద్వారా సామాజిక చైతన్యాన్ని విస్తరించారు. వీరితోపాటు పెద్దగా ప్రచారంలోకి రాని అనేక మంది కవులు, రచయితలు కూడా ఎన్నో కష్టనష్టాలను భరిస్తూ ప్రజాపక్ష సాహిత్య సంప్రదాయాన్ని నేటికీ కొనసాగిస్తున్నారు. అందువల్ల మారిన కాలానుగుణంగా సమస్యల రూపాలు మారినా, ప్రజల పక్షాన నిలిచే సాహిత్య బాధ్యత మాత్రం మారలేదని ఈ కాలం స్పష్టం చేసింది. ఈ కాలంలోనే మాతృభాషలో విద్యాబోధన స్థానంలో ఇంగ్లీషు మాధ్యమానికి ప్రాధాన్యం పెరిగింది. ఒకే దేశం, ఒకే భాష అనే పేరుతో ప్రాంతీయ భాషలపై దాడులు ముమ్మరమయ్యాయి. సాహిత్య పురస్కారాల ఎంపికలో ప్రభుత్వాల జోక్యం పెరిగింది. భాషాభివృద్ధికి దోహదపడిన ప్రచురణలు, ప్రోత్సాహకాలు నిర్వీర్యమయ్యాయి. ఒకప్పుడు గ్రామీణ ప్రజలకు విజ్ఞానాన్ని, సాహిత్యాన్ని చేరవేసిన గ్రంథాలయాలు నేడు పుస్తకాలు లేక, సారథులు లేక వెలవెలబోతున్నాయి. గ్రంథాలయ సెస్సు వసూలు చేస్తున్నప్పటికీ, ఆ నిధులను గ్రంథాలయాల అభివృద్ధికి వినియోగించడం లేదు. యూనివర్సిటీల్లో అధ్యాపకుల కొరత తీవ్రమైంది. స్కూళ్లు, కళాశాలల్లో ఉపాధ్యాయుల కొరతతో పాటు విద్యా నిర్వహణలోనూ ప్రైవేటీకరణ పెరిగింది. నవభారత నిర్మాణానికి మూలాధారమైన విద్య, విజ్ఞాన రంగాలు క్రమంగా నిర్లక్ష్యానికి గురవుతున్నాయి. అందరికీ చదవడం, రాయడం నేర్పించి నిరక్షరాస్యతను నిర్మూలించాలన్న స్వాతంత్ర్యానంతర లక్ష్యం అసంపూర్తిగానే మిగిలిపోయింది. స్వాతంత్ర్యోద్యమం ప్రజలకు అందించిన మరో గొప్ప విలువ లౌకికతత్వం. అన్ని మతాల ప్రజలు 'భిన్నత్వంలో ఏకత్వం' అనే భావనను బలపరిచారు. రాజ్యం మతానికి దూరంగా ఉండాలన్న సూత్రాన్ని రాజ్యాంగం ఆమోదించింది. కానీ పాలక వర్గాలు దానిని అన్ని మతాలకు సమాన దూరం అనే వ్యాఖ్యానానికి పరిమితం చేసి, ఆచరణలో వక్రీకరించాయి. ఫలితంగా ఓటు బ్యాంకు రాజకీయాలు, మత విభజనలు, మతోన్మాద శక్తులు బలపడ్డాయి. లౌకికవాదం నేడు కొత్త సవాళ్లను ఎదుర్కొంటోంది. అందువల్ల లౌకికవాదాన్ని కాపాడటం నేటి సాహిత్యోద్యమం ప్రధాన బాధ్యతగా మారింది.మారిన విధానాల వల్ల గతంలో దళితులు, గిరిజనులు పొందిన అసైన్డ్ భూములకూ ముప్పు ఏర్పడింది. పరిశ్రమల పేరుతో ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడమే కాకుండా, ప్రైవేటు వర్గాలకు అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. కొత్త భూములు ఇవ్వకపోగా, ఇప్పటికే వున్న అసైన్డ్ భూములను కూడా సంపన్న వర్గాల చేతుల్లోకి వెళ్లేలా విధానాలు రూపొందుతున్నాయి. స్వాతంత్ర్యానంతరం ప్రజలు సాధించుకున్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు అనేక నిబంధనలు, షరతులు మధ్య నేడు కుదింపునకు గురౌతున్నాయి. ప్రశ్నించే గొంతుకలపై నిర్బంధం పెరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో రైతాంగం, కార్మికులు, కూలీలు, అణగారిన వర్గాల పక్షాన నిలబడటం నేటి సాహిత్యం బాధ్యత. విశాఖ ఉక్కు వంటి ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణకు జరుగుతున్న పోరాటాలకు, ఉద్యమాలకు సాహిత్యం బాసటగా నిలవాలి. ఒకప్పుడు బ్రిటీష్ సామ్రాజ్యవాదం ప్రపంచ దేశాలను తన ఆధీనంలోకి తెచ్చుకోవడానికి ప్రయత్నించినట్లే, నేడు ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై ఆధిపత్యం కోసం సామ్రాజ్యవాద శక్తులు వివిధ రూపాల్లో దాడులు కొనసాగిస్తున్నాయి. పశ్చిమాసియాలో చమురు సంపదపై ఆధిపత్యాన్ని కొనసాగించడానికి ఇరాన్ ఆటంకంగా ఉందని ట్రంప్ దానిపై యుద్ధాన్ని ప్రకటించాడు. అనేక దేశాలను తన సైనిక, ఆర్థిక బలంతో లొంగదీసుకున్నట్లే, లొంగని దేశాలను కూడా లొంగదీసుకోవాలనే ప్రయత్నంలో భాగంగానే వెనిజులాపై అర్ధరాత్రి దాడి చేసి దేశాధ్యక్షుడు మదురో, ఆయన భార్యను బలవంతంగా ఎత్తుకుపోయి న్యూయార్క్ జైలులో నిర్బంధించాడు. ప్రపంచ ప్రజాభిప్రాయం ఈ దౌర్జన్యాలను తీవ్రంగా ఖండించింది. ప్రపంచంలో ప్రజాభిప్రాయ చుక్కెదురైనందునే ఇరాన్లో అమెరికా ఆటలు సాగలేదు. ప్రాణాలైనా ఇస్తాం గానీ లొంగేది లేదని ఇరాన్ ప్రకటించింది. ప్రపంచ బలాబలాలు ఏకపక్షంగా లేవని తాజా పరిణామాలు స్పష్టం చేస్తున్నాయని పత్రికలు వ్యాఖ్యానించాయి.

## రామా, కప్పేయరా....

ఆపరేషన్ కవరప్.. కుంభకోణం దాచివేత. ఇప్పుడు అయోధ్య రాముడికి అదే పెద్ద తల నొప్పిగా తయారైంది. తన నగలు, విరాళాలు పోతే పోయాయని ఎలాగో సరిపెట్టుకుందాం అనుకున్నా సంఘపరివార్ భక్తులు ఒక్క పట్టాన వదలిపెట్టడం లేదు. 'బ్రోచేవారెవరురా...' అంటూ తమను ఈ గండం నుంచి గట్టెక్కించే పని కూడా ఆయననే చూసి పెట్టమంటున్నారట. భారీ కుంభకోణం బద్దలైనా పెదవి విప్పని మౌన ముని నరేంద్ర మోడీ లాగే దేశ ప్రజలు కూడా నోరు మూసుకోవాలని ఉపదేశిస్తున్నారు. ఏదో చిన్నపాటి చౌర్యానికే ప్రతిపక్షాలు గొడవ చేస్తున్నాయి చూడండని ఎదురు దాడికి పాల్పడుతున్నాయి. అయోధ్య ట్రస్టు కూడా ఏదో పైపై చర్యలతో సరిపెట్టేందుకు హడావుడి పడుతున్నది. ఆరెస్సెస్ అధినేత మోహన్ భగవత్‌ను ఈ విషయమై ప్రశ్నిస్తే రామరామ అని ముక్తసరిగా ముగించారు యు.పి ముఖ్యమంత్రి ఆదిత్యనాథ్ తాను సిట్ వేసి దొంగలను అరికడితే తమపైనే ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహిస్తున్నారు. బిజెపి జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ కూడా యు.పి లో ప్రచారం చేసి వస్తూ అయోధ్య చోరీ వల్ల యు.పి లో మన విజయావకాశాలు తగ్గకుండా చూసుకోవాలని ఎన్నికల సుభాషితాలే గుప్పించి వదిలారు. వీరందరిని మించిన ప్రబుద్ధుడు ఎస్.గురుమూర్తి. పరివార్ ప్రియతమ వ్యాఖ్యాత, వ్యవహార నిపుణుడు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌లో ఎప్పుడూ సంఘ్ వాదనలే చేస్తుంటారు. ఈ రెండు రోజులలో రెండు భాగాలుగా రాసిన వ్యాసాలలో గురుమూర్తి అయోధ్యలో చిన్న దొంగతనాన్ని పెద్దదిగా చూపి ఎన్నికల్లో లబ్ధి పొందాలని ప్రతిపక్ష సమాజ్ వాది పార్టీ, కాంగ్రెస్ వంటివి పథకాలు వేస్తున్నాయని ధ్వజమెత్తారు. 1992 నుంచి విహెచ్‌పి నాయకత్వంలో రామజన్మభూమి ట్రస్టు నడిపిన హిందూత్వ ఉద్యమాన్ని ఆయన ఏకరువు పెడుతూ బిజెపి అప్రమత్తంగా లేకపోతే ప్రజలలో విముఖత వచ్చే ప్రమాదముంటుందని అంగీకరించారు. ఇంతకూ మాజీ ముఖ్యమంత్రి అఖిలేశ్ యాదవ్...టీనూ అనే ఆటో డ్రైవర్ ద్వారా ఈ కూపీ లాగారట. ఇతను యాదవ్‌ను కావాలనే చేర్చి అల్లుకుపోయేలా చేశారట. వరుసగా ఫోన్‌లు చేసి తెలుసుకునేవారట. అయోధ్య తర్వాత వరుసగా ఇతర ప్రసిద్ధ యాత్రా స్థలాల్లో కూడా సందేహాలు పెరగడం కొసమెరుపు. ఎ.పి లో కూడా కీలక ఆలయాలకు భక్తులు పెరిగారు గానీ వసూళ్లు తగ్గాయని కొన్ని లెక్కలు విడుదలవుతున్నాయి. రాముడే చూసుకోవాలిక!

# నేడు హస్తినకు సీఎం రేవంత్ రెడ్డి..

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో చాలాకాలం నుంచి పెండింగ్‌లో ఉన్న పలు కార్పొరేషన్ల నామినేటెడ్ పదవుల భర్తీపై సీఎం, ఏఐసీసీ అగ్రనేతలతో చర్చించే అవకాశం ఉంది. పార్టీ కోసం కష్టపడిన సీనియర్లు, ఇతర ముఖ్య నేతలకు పదవుల కేటాయింపునకు సంబంధించిన తుది జాబితాను అధిష్టానానికి అందజేయబోతున్నట్లుగా ప్రచారం జరుగుతోంది.

# పోలవరం-బనకచర్లకు తెరచాటు సహకారం..

(మొదటి పేజీ తరువాయి)


ప్రభుత్వం తెరచాటున దానికి ఎంతగా సహకరిస్తోందో సోమవారం సుప్రీంకోర్టు ఆదేశాలను చూస్తే స్పష్టమవుతోందని కవిత ఆరోపించారు. సీఎం రేవంత్‌కు తెలంగాణ నీటి హక్కులపై కనీస సోయి లేదని విమర్శించారు. ఏపీ కడుతున్న అక్రమ ప్రాజెక్టును అడ్డుకోవడానికి కనీసం పటిష్టమైన పిటిషన్ కూడా వేయలేదంటే, ఏపీ సీఎంతో రేవంత్ రెడ్డి జరుపుతున్న ములాఖత్ రాజకీయాలు ఏ స్థాయిలో ఉన్నాయో ప్రజలు అర్థం చేసుకోవచ్చని కవిత అన్నారు. ఈ లింక్ ప్రాజెక్టుపై ఏపీ ప్రభుత్వానికి కనీసం నోటీసులు ఇవ్వడానికి కూడా సుప్రీంకోర్టు నిరాకరించిందని, లోపాలతో కూడిన పిటిషన్ ఆధారంగా తాము ఇంజక్షన్ ఆర్డర్ ఇవ్వలేమని కోర్టు చెప్పడాన్ని ఎత్తిచూపారు. తన రాజకీయ ప్రయోజనాల కోసం ఏపీ సీఎంకు గురుదక్షిణగా మన గోదావరి నీళ్లను రాసిస్తున్నారని ఈ బలహీనమైన పిటిషన్‌తో తేలిపోయిందని కవిత ఫైర్ అయ్యారు.

**తెలంగాణ గడ్డ క్షమించదు..**

ఏపీ తలపెట్టిన పోలవరం- బనకచర్ల లింక్ ప్రాజెక్టుపై ఇప్పటికైనా లోపాలు లేని అత్యంత పటిష్టమైన పిటిషన్‌ను సుప్రీంకోర్టులో దాఖలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఒకవేళ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ అక్రమ ప్రాజెక్టును న్యాయపరంగా అడ్డుకోలేకపోతే.. తెలంగాణ గడ్డ, ఇక్కడి ప్రజలు ఈ ప్రభుత్వాన్ని, సీఎం రేవంత్ రెడ్డిని ఎన్నటికీ క్షమించరనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని కవిత వార్నింగ్ ఇచ్చారు.

# 'ప్రాజెక్ట్ సిద్ధి'తో పోలీస్ సంక్షేమానికి కొత్త దిశ

## ఆధునిక జిమ్ ప్రారంభం.. నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక కార్యక్రమాలు






**నిర్భయవార్త ప్రతినిధి, సిద్దిపేట:**

సిద్దిపేట పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ ప్రత్యేక చొరవతో పోలీస్ సిబ్బంది శారీరక, మానసిక ఆరోగ్యం, సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి లక్ష్యంగా రూపొందించిన 'ప్రాజెక్ట్ సిద్ధి' కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట ఆర్మ్‌డ్ రిజర్వ్ (ఏఆర్) హెడ్‌క్వార్టర్స్‌లో అత్యాధునిక వసతులతో కూడిన నూతన జిమ్‌ను ప్రారంభించారు. పోలీస్ సిబ్బంది విధి నిర్వహణలో ఎదుర్కొనే ఒత్తిడిని తగ్గించి, వారిని మరింత సమర్థులుగా తీర్చిదిద్దేందుకు 'ప్రాజెక్ట్ సిద్ధి' కింద పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ప్రతి వారం 3.2 కిలోమీటర్లు, 5 కిలోమీటర్లు, 10 కిలోమీటర్ల రన్నింగ్ ఈవెంట్లతో పాటు యోగా, ధ్యానం, కరాటే శిక్షణను నిరంతరం నిర్వహిస్తున్నారు. తాజాగా ఆధునిక జిమ్‌ను కూడా అందుబాటులోకి తీసుకువచ్చారు. అదే విధంగా ఏఆర్ పోలీస్ సిబ్బందికి ఐటీఐ ఆధారిత వెహికల్ మెకానిక్, ఎలక్ట్రికల్ కోర్సుల్లో శిక్షణతో పాటు టైలరింగ్ కోర్సును కూడా ప్రారంభించారు. సిబ్బందిలో ఆర్థిక క్రమశిక్షణ, మానసిక ప్రశాంతత పెంపొందించేందుకు ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, స్ట్రెస్ మేనేజ్‌మెంట్‌పై ప్రత్యేక తరగతులను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ఒత్తిడి ఉపశమన చర్యల్లో భాగంగా చేరియాల్ పెయింటింగ్‌పై ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించగా, సిబ్బంది నుంచి మంచి స్పందన లభించింది. అలాగే 2024 బ్యాచ్ సివిల్ పోలీస్ కానిస్టేబుళ్ల కోసం స్కిల్ అప్‌గ్రేడేషన్ కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది విధుల్లోనే కాకుండా వ్యక్తిగత జీవితంలో కూడా ఆరోగ్యంగా, ఒత్తిడి లేకుండా ఉండేలా చూడటమే 'ప్రాజెక్ట్ సిద్ధి' ప్రధాన లక్ష్యమని తెలిపారు. భవిష్యత్తులో పోలీస్ సంక్షేమం కోసం మరిన్ని వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తామని ఆమె పేర్కొన్నారు.

# సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురు




**నిర్భయవార్త ప్రతినిధి, హైదరాబాద్:**

సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరిగింది. పోలవరం ప్రాజెక్టు, కృష్ణా నీటి వినియోగం, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ అంశాలపై తెలంగాణ దాఖలు చేసిన ఈ పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. అయితే ఈ విచారణలో తెలంగాణ ప్రభుత్వానికి న్యాయస్థానంలో గట్టి ఎదురుదెబ్బ తగిలింది. విచారణ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ.. ఈ కేసులో మొత్తం 15 మంది ప్రతివాదులు ఉన్నారని, ఏపీ ప్రభుత్వం చేపడుతున్న పనులపై తక్షణమే స్టే (ఇంజెక్షన్ ఉత్తర్వులు) ఇవ్వడంతో పాటు నోటీసులు జారీ చేయాలని అభ్యర్థించారు. అయితే, తెలంగాణ దాఖలు చేసిన ప్రధాన పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయని జస్టిస్ విక్రమ్‌నాథ్ ధర్మాసనం వేలెత్తి చూపింది. పిటిషన్‌లోని ఆ లోపాలను పూర్తిగా సరిదిద్దే వరకు ఎలాంటి క్షేత్రస్థాయి విచారణ చేపట్టడం కుదరదని స్పష్టం చేసింది. తొలుత ఆ లోపాలను సరిదిద్దిన తర్వాతే విచారణలో మిగతా అంశాలను పరిశీలిస్తామని కోర్టు తేల్చి చెప్పింది. పిటిషన్‌ను విచారణకు స్వీకరించకుండా, ప్రాథమిక లోపాలు ఉన్న స్థితిలో ఏపీ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం కానీ, ఇంజెక్షన్ ఉత్తర్వులు ఇవ్వడం కానీ అస్సలు కుదరదని సుప్రీంకోర్టు స్పష్టం చేస్తూ తదుపరి విచారణను వాయిదా వేసింది.

# జాతీయ స్థాయి నిపుణుల అనుమతుల మేరకే ప్రాజెక్టు పున నిర్మాణ పనులు

(మొదటి పేజీ తరువాయి)

ఇప్పటికే నిపుణులతో కమిటీ వేసి పూర్తి నివేదిక తెప్పించామని, ఎంత ఖర్చయినా ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేస్తామని తెలిపారు. సోమవారం భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, రెవెన్యూ, గృహ నిర్మాణ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి జిల్లాలోని కన్నాయిగూడెం మండలం గుట్టల గంగారం వద్ద నిర్మించిన దేవాదుల ప్రాజెక్టును పరిశీలించారు. హైదరాబాద్ నుండి నేరుగా దేవాదుల చేరుకున్న మంత్రులు సమ్మక్క సారక్క బ్యారేజీని పరిశీలించిన అనంతరం దేవాదుల ప్రాజెక్టు వద్ద అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ కు సంబంధించిన వివరాలను సంబధిత అధికారులు మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా బట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్టంలో నీటి సమస్య తీర్చడానికి ముందస్తు ప్రణాళికతో నిర్ణయాలు తీసుకుంటున్నామని, దేవాదుల వద్ద ఏర్పాటు చేసిన 10 పంపుల ద్వారా 12 జిల్లాల్లోని 17 శాసన సభ కేంద్రాలకు నీటిని తరలిస్తామని తెలిపారు. దేవాదులకు సంబంధించిన 194 కోట్ల పెండింగ్ బిల్లులు ఇప్పటికే విడుదల చేశామని, బిఆర్ఎస్ హయంలో నాసిరకంగా ప్రాజెక్టుల నిర్మాణ పనులు చేపట్టిన కారణంగానే మీరు పనికి రాకుండా పోయాయని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలతో నిర్మించిన భారీ ప్రాజెక్టు నిర్మాణ పనులను సెంట్రల్ సేఫ్టీ అధికారులు పరిశీలించి నివేదిక సమర్పించారని, వారు నిర్మించిన ప్రాజెక్టుల వద్ద గోదావరి జిల్లాలో చేస్తే 44 గ్రామాలు నీటిన మునిగిపోయే అవకాశం ఉందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో నిర్మించిన భారీ ప్రాజెక్టులు నేటికీ కట్టుదిట్టంగా ఉన్నాయని, కమిషన్ల కోసం బిఆర్ఎస్ నాయకులు నిర్మించిన ప్రాజెక్టు కూలిపోతున్నాయని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఆ పార్టీ నాయకులు అనేక ఆరోపణలు చేస్తున్నారని, రానున్న రోజుల్లో జల యజ్ఞం పేరుతో ఎన్ని కోట్లు ఖర్చయినా అన్ని ప్రాజెక్టులను పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల సొమ్మును దిగమింగిన ఆ పార్టీ నాయకులకు ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని అన్నారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. దేవాదుల ప్రాజెక్టు వద్ద పది మోటర్లను ఏర్పాటు చేయగా ప్రస్తుతం ఏడు పంపుల ద్వారా నీటిని ఎత్తిపోస్తున్నారని, దీని ద్వారా 38.16 టీఎంసీల నీటిని వినియోగించుకునే అవకాశం ఉందని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టు ద్వారా 6 లక్షల 14 వేల 750 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉందని, 664 కిలోమీటర్ల వరకు 21 లిఫ్టుల ద్వారా పంపిణీ చేస్తున్నామని వివరించారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టులను బిఆర్ఎస్ పార్టీ హయాంలోనే నిర్మించగా ఆ పార్టీ అధికారంలో ఉన్నప్పుడే పిల్లర్లు దెబ్బతిన్నాయని దీంతో ఆ ప్రాజెక్టుల ద్వారా నీటిని తరలించే అవకాశం లేకుండా పోయిందని అన్నారు. కూలిపోయిన ప్రాజెక్టుల ద్వారా చుక్క నీరు రాకపోయినా రికార్డు స్థాయిలో మూడున్నర లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని పండించి రైతులకు 80 వేల కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో ఎస్సారెస్పీ, నిజాంసాగర్, నాగార్జునసాగర్, శ్రీశైలం చెక్కుచెదరకుండా ఉన్నాయని, కమీషన్లు కక్కుర్తి పడి బిఆర్ఎస్ నాయకులు నిర్మించిన ప్రాజెక్టులు కూలిపోయాయని, దీంతో ప్రజాధనం వృధా అయిందని వివరించారు. 10 సంవత్సరాల కాలంలో ఆ పార్టీ నాయకులు 1.81 లక్షల కోట్లు ఇరిగేషన్ పై ఖర్చు చేశారని ఖర్చు చేసిన నిధులు గోదావరిలో కలిసిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. నిజాన్ని అబద్ధంగా అబద్ధాన్ని నిజంగా చెప్పడంలో బిఆర్ఎస్ నాయకులు ముందంజలో ఉన్నారని శకునిమామ మాటలు విని అబద్ధాల రావు, గ్రామాలలో కాంగ్రెస్ పార్టీపై రోజు ఆరోపణలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. దేవాదుల ప్రాజెక్టును పూర్తిస్థాయిలో వినియోగించుకోవడానికి ఎంత ఖర్చయినా వెనకంజు వేసే ప్రసక్తే లేదని అన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాగరాజు, యశస్విని రెడ్డి, జిల్లా కలెక్టర్ బోర్కేడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, డిఎఫ్ఓ వికాస్ మీనా, ఐటీడీఏ పీవో లెనిన్ వత్సల్ టొప్పో , కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# యునాని వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

**జనవరి నాటికి ఓపీ బ్లాక్, ఫార్మసీ భవనం పూర్తి కావాలి..**

హైదరాబాద్‌లోని ప్రభుత్వ నిజామియా టిబ్బీ కాలేజీ, నిజామియా జనరల్ హాస్పిటల్ రాష్ట్రంలోనే యునాని వైద్య సేవలకు ప్రతిష్ఠాత్మక సంస్థలని మంత్రి పేర్కొన్నారు. వాటి అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని స్పష్టం చేశారు. హాస్పిటల్‌లో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న ఓపీ బ్లాక్, ఫార్మసీ భవనం పనులను వేగవంతం చేయాలని టీజీఎంఎస్ఐడీసీ చీఫ్ ఇంజనీర్‌ను మంత్రి ఆదేశించారు. వచ్చే జనవరి నాటికి ఈ నిర్మాణ పనులన్నింటినీ పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. అదేవిధంగా హాస్పిటల్‌లో డాక్టర్లు, టీచింగ్ ఫాకల్టీ, ఇతర సిబ్బంది పోస్టులు ఖాళీగా ఉండడం వల్ల వైద్య సేవలు, విద్యా కార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం పడకుండా చూడాలని మంత్రి స్పష్టం చేశారు. వెంటనే ఖాళీల భర్తీకి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించారు. యునాని డిస్పెన్సరీలు, హాస్పిటల్స్‌లో అవసరమైన మందులు, పరికరాలు, మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు.

**రూ.52.50 కోట్లతో వారసత్వ భవనాల పునరుద్ధరణ**

ఈ సమావేశంలో ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు మాట్లాడుతూ.. ఆయుష్‌లో గతేడాది 138 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయడంతో, డాక్టర్ల కొరత తీరిందన్నారు. నిజామియా టిబ్బీ కాలేజీ, నిజామియా జనరల్ హాస్పిటల్ వారసత్వ భవనాల పునరుద్ధరణ, కొత్త భవనాల నిర్మాణానికి ప్రభుత్వం రూ.52.50 కోట్లు మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు వివరించారు. అవసరమైన యునాని మందుల కొనుగోలు, పంపిణీ కూడా నిరంతరాయంగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు. రాష్ట్ర స్థాయి యునాని డ్రగ్ తయారీ యూనిట్ ఏర్పాటుకు సిద్ధం చేసిన ప్రాజెక్టు ప్రతిపాదనను వేగవంతం చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. మౌలాలిలోని ప్రభుత్వ యునాని డిస్పెన్సరీ భవనానికి సంబంధించిన సమస్యలను పరిశీలించి, అక్కడ యునాని వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో చార్మినార్ ఎమ్మెల్యే మీర్ జుల్ఫికర్ అలీ, ఆరోగ్యశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ డాక్టర్ క్రిస్టినా జడ్ చొంగ్తు, ఆయుష్ డైరెక్టర్ శ్రీకాంత్ బాబు, నిజామియా టిబ్బీ హాస్పిటల్ సూపరింటెండెంట్ మరియు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో దుస్థితికి కారణం కాంగ్రెస్, బీఆర్ఎస్‌లే: కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



(మొదటి పేజీ తరువాయి)

ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం వేలం ప్రక్రియ లేకుండా సింగరేణికి కేటాయించిన ఏకైక బొగ్గు గని తాడిచర్ల-2 బ్లాక్ అని తెలిపారు. ఈ బ్లాక్‌లో గ్రేడ్-8 నాణ్యమైన బొగ్గు లభిస్తుందని, మరో 40 నుంచి 50 సంవత్సరాల పాటు సింగరేణికి అవసరమైన బొగ్గు అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. తాడిచర్ల-2 బ్లాక్‌ను సింగరేణికి కేటాయించిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ కూడా మోదీ ప్రభుత్వమే సింగరేణికి కేటాయించిందని గుర్తు చేశారు. సింగరేణి సమస్యలపై తాను అనేకసార్లు ప్రధాని మోదీ దృష్టికి తీసుకెళ్లానని, సంస్థకు మరిన్ని బొగ్గు బ్లాకులు అవసరమని కేంద్రానికి వివరించానని చెప్పారు. ప్రస్తుతం సింగరేణి ఎదుర్కొంటున్న పరిస్థితులకు బీఆర్ఎస్ ప్రభుత్వమే పూర్తిగా బాధ్యత వహించాలని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అహంకారపూరిత నిర్ణయాలు, సింగరేణిని కేవలం ఓటు బ్యాంకుగా ఉపయోగించుకోవడమే సంస్థ పరిస్థితి దిగజారడానికి కారణమని విమర్శించారు. పదేళ్లపాటు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం సింగరేణికి చేసిన మేలు ఏమిటో ప్రజలకు చెప్పాలని కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ కేటాయింపుపై కేసీఆర్ ఎప్పుడూ మాట్లాడలేదన్నారు. సింగరేణికి ఇవ్వాల్సిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. సింగరేణి నుంచి తీసుకున్న బొగ్గు, విద్యుత్ బకాయిలను చెల్లించకుండా బీఆర్ఎస్ ప్రభుత్వం సుమారు రూ.24 వేల కోట్ల అప్పు పెట్టిందని ఆరోపించారు. రాష్ట్రంలో 49 శాతం వాటా ఉన్నప్పటికీ బీఆర్ఎస్, కాంగ్రెస్ ప్రభుత్వాలు సింగరేణి అభివృద్ధి కోసం కేంద్రాన్ని సమర్థవంతంగా సంప్రదించలేదని, ఈ రెండు పార్టీలు సింగరేణిని రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే ఉపయోగించుకున్నాయని కిషన్ రెడ్డి విమర్శించారు.

# దొంతికుంట చెరువుపై ఆక్రమణల ఉచ్చు.. రాజ్యాంగ హక్కులకే పాతర!

### ఆర్టికల్ 21ని తుంగలో తొక్కుతున్న అశ్వారావుపేట అధికారులు!

### ఎఫ్.టి.ఎల్, బఫర్ జోన్లు మాయం.. 'వాకింగ్ ట్రాక్' సాకుతో అక్రమార్కులకు కొమ్ముకాస్తున్న వైనం!







అశ్వారావుపేట, జూలై 14 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి) ప్రకృతి ప్రసాదించిన జలవనరులను కాపాడాల్సిన అధికారులే.. కాసుల కక్కుర్తితో అక్రమార్కులకు సాగిలపడుతున్నారు. అశ్వారావుపేటలోని చారిత్రక 'దొంతికుంట చెరువు'ను నిలువునా పూడ్చేస్తూ, భావితరాల నోట్లో మట్టి కొడుతున్నారు. చెరువు ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఖీూ), 9 మీటర్ల బఫర్ జోన్ నిబంధనలను బూడిదలో పోసిన పన్నీరు చేస్తూ.. అక్కడ వ్యాపార సముదాయాలు, ప్రైవేట్ లేఅవుట్లకు అనుమతులు ఇవ్వడం వెనుక లక్షలాది రూపాయల చేతులు మారాయనే ఆరోపణలు గుప్పుమంటున్నాయి.

**రాజ్యాంగం కల్పించిన 'జీవించే హక్కు' ఏమైంది?**

భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (ప్రాణ రక్షణ మరియు జీవించే హక్కు) ప్రకారం పౌరులందరికీ స్వచ్ఛమైన తాగునీరు, కాలుష్య రహిత పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అలాగే ఆర్టికల్ 51ూ(స్త్ర) ప్రకారం నదులు, చెరువులు, వన్యప్రాణులను సంరక్షించడం ప్రతి ఒక్కరి ప్రాథమిక విధి.కానీ, అశ్వారావుపేటలో రాజ్యాంగం కల్పించిన హక్కులను, సుప్రీంకోర్టు ఉత్తర్వులను అధికారులు అక్రమార్కుల కాళ్ల ముందు తాకట్టు పెట్టారు. సాగునీరు, తాగునీరు అందిస్తూ పర్యావరణ సమతుల్యతను కాపాడే దొంతికుంట చెరువును కుంచించుకుపోయేలా చేయడం పౌరుల జీవించే హక్కును కాలరాయడమే అవుతుంది.

అభివృద్ధి పేరిట వినాశనం.

**వాకింగ్ ట్రాక్ ఒక మాయాజాలం!**

చెరువును రక్షించాల్సింది పోయి, 'అభివృద్ధి' అనే ముసుగు వేసి చెరువు లోపలికి మట్టిని తోలి పూడుస్తున్నారు. చెరువు చుట్టూ ఉన్న హద్దులను లోపలికి జరుపుతూ 'వాకింగ్ ట్రాక్' నిర్మించడం వెనుక అసలు రహస్యం.. ఎఫ్ టి ఎల్ పరిధిలో రాత్రి, పగలు తేడాలకుండా చెరువులో మట్టిని పోసి సదులు చేస్తూ ఉన్నప్పుడు అధికారికి తెలియజేసిన అధికారులు పట్టించకపోవడంతో ఈ చెరువులో మట్టిని అధికారులకు కనపడలేదా అధికారులకు తెలియజేసిన సందర్భంలో అనేక ఉన్నాయి, మరియు అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకునే నాధుడే కరువైయ్యారు, ఆక్రమణదారులకు మేలు చేయడమేనని స్థానిక ప్రజలు బాహాటంగా చర్చించుకుంటున్నారు. 9 మీటర్ల బఫర్ జోన్ పరిధిని అసలు లెక్కించకుండా, ఇంత ఆదరాబా దరాగా నాసిరకం పనులతో చెరువులో వాకింగ్ ట్రాక్ వేయటానికి హద్దు నిర్మించడం చెరువు ను మింగేస్తున్నారని జనం ప్రశ్నిస్తున్నారు.గతంలో ?అక్రమ లేఅవుట్లకు అనుమతులు ఎవరిచ్చారువరద ముంపు వచ్చే ప్రమాదం ఉన్న ఎఫ్.టి.ఎల్ భూముల్లో వ్యాపార సముదాయాలకు, వెంచర్లకు అనుమతులు ఎలా ఇచ్చారు చట్టం ప్రకారం ఈ లేఅవుట్లను ఆవోదించారు? ఎందుకుబాధ్యులైన అధికారులపై చట్టపరమైన చర్యలు ఎందుకు తీసుకోరు? నిబంధనల ప్రకారం చెరువును యథాతథంగా ఉంచకుండా, దాన్ని చిన్న ( చెరువు) కుంటలా మార్చేసి భావితరాలకు మీరు ఇచ్చే 'అభివృద్ధి' ఇదేనా అని మేధావులు నిలదీస్తున్నారు. ఈ దొంతికుంట చెరువు విధ్వంసంపై ఉన్నతాధికారులు నిద్ర మత్తు వీడాలి. వెంటనే ఇరిగేషన్, రెవెన్యూ విభాగాలతో సంయుక్త సర్వే నిర్వహించిన , చెరువు అసలు హద్దులను (ఖీూ) నిర్ధారించాలి. అక్రమంగా నిర్మించిన కట్టడాలను నిబంధనలు ఉల్లంఘించిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి. అశ్వారావుపేట ప్రజలకు త్రాగునీరు, రైతులకు కాలవలు సాగునీరు అందించాలి, మా చెరువు మాకు కావాలి అశ్వారావుపేట ప్రజల నినాదం ఇదే.

## అర్హులైన గిరిజన కుటుంబాలకు ఐటీడీఏ సంక్షేమ పథకాలు అందించే విధంగా యూనిట్ అధికారులు చొరవ చూపండి

### ఐటీడీఏ పీవో బి.రాహుల్..





భద్రాచలం జులై 13 నిర్భయ వార్త ప్రతినిధి : ఆదివాసి గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో తమ వ్యక్తిగత సమస్యలు వివిధ పథకాల కోసం విన్నవించిన గిరిజనులకు వారి యొక్క సమస్యలు పరిష్కారం అయ్యేలా సంబంధిత యూనిట్ అధికారులు చొరవ చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు సోమవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్లో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఎస్ డి సి ఆనంద్ కుమార్, డిడి ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం ఆర్సివో అరుణ కుమారి, ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ తో కలిసి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించి, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి వారికి సంబంధించిన సమస్యలు పరిష్కరించి, అర్హులైన గిరిజనులకు వారికి కావలసిన వివిధ సంక్షేమ పథకాలు అందించడానికి సంబంధిత అధికారులకు పంపుతూ అర్హులైన ప్రతి గిరిజన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు అందే విధంగా సంబంధిత యూనిట్ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. ఈరోజు గిరిజన దర్బార్లో భూ సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, పోడు భూముల పట్టాలు ఆన్లైన్ చేయుట కొరకు, వ్యవసాయానికి సంబంధించి కరెంటు, మోటారు, బోరు ఇప్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనోపాధి పెంపొందించుకోవడానికి సబ్సిడీపై రుణాలు ఇప్పించుట కొరకు, గిరిజన గ్రామాలలో నూతనంగా మత్య సొసైటీలు ఏర్పాటు కొరకు, ప్రభుత్వ, ప్రవేట్ రంగాలలో స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించు కోవడానికి వ్యక్తిగత శిక్షణలు ఇప్పించుట కొరకు, సోలార్ ద్వారా తమ పొలాలలో విద్యుత్ సౌకర్యం కల్పించుట కొరకు దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక వెసులుబాటు కల్పించుట కొరకు, గురుకులాలలో సీట్లు ఇప్పించుట కొరకు, కొండరెడ్ల గిరిజన గ్రామాలలో అంగనవాడి టీచర్ ఉద్యోగం ఇప్పించుట కొరకు, వితంతు, ఒంటరి మహిళ, వృద్ధాప్యపు పెన్షన్లు ఇప్పించుట కొరకు, కళ్యాణ లక్ష్మి ప్రోత్సాహకాలు అందించుట కొరకు, మరియు ఇతర ఆర్థిక ప్రయోజనాలు కొరకు గిరిజనులు అర్జీలు పెట్టుకున్నారని ఆయన అన్నారు. గిరిజన దర్బార్లో సమర్పించిన అర్జీలు అన్ని ప్రత్యేకమైన రిజిస్టర్లో ఆన్లైన్ ద్వారా నమోదు చేసి విడుత లవారీగా అర్హులైన ప్రతి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో సున్నం రాంబాబు, కొండ రెడ్ల అధికారి గన్యా నాయక్, ఏపీవో పవర్ వేణు, మిషన్ భగీరథ ఏ ఈ ఈ నారాయ ణరావు, ఎల్ టి ఆర్ డి టి మనిధర్, హౌసింగ్ ఏఈ హేమంత్, ఐసిడిఎస్ సూపర్వైజర్ సుశీల, మేనేజర్ ఆదినారాయణ,జేడీఎం హరికృష్ణ, నరేందర్, విజయ్, లింగా నాయక్, స్వాతి, నాగేశ్వరరావు పాల్గొన్నారు

## నన్నపనేని జడ్పీ హెసర్లీలులో ప్రతిభావంతులకు, నగదు పురస్కారాలు అందజేత..

### హెచ్ఎం కొనకంచి శ్రీనివాసరావు





భద్రాచలం జులై 13 నిర్భయ వార్త ప్రతినిధి : విద్యార్థులు 10 సంవత్సరాలు కష్టపడి చదివి, పదవ తరగతిలో అత్యుత్తమ గ్రేడులలో పాసై పై చదువులు చదవడానికి వారిని ప్రోత్సహిస్తూ ఇటువంటి పురస్కారాలు అందించడం చాలా సంతోషకరమని ఈ సందర్భంగా ఆ సంస్థ ప్రతినిధులకు విద్యార్థుల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు నన్నపనేని జడ్పీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కొనకంచి శ్రీనివాసరావు అన్నారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని నన్నపనేని జడ్పీ హైస్కూల్ ఆవరణలో ఆనందనిలయం' హార్ట్ ఫుల్ నెస్ ధ్యాన కేంద్రం, మెడికల్ కాలనీ, భద్రాచలం నిర్వాహకులు కె.వి. బాబు తమ తల్లితండ్రులు కంభంపాటి వీర రాఘవరావు సత్యవతి జ్ఞాపకార్థం, నన్నపనేని జడ్పీ హైస్కూల్లో మార్చిలో జరిగిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ప్రతిభను కనపరిచిన విద్యార్థులు మోతం భరత్, ఉడత చరణ్ లకు రు 5,000 రూపాయల చొప్పున ఇద్దరికీ కలిపి మొత్తం పదివేల రూపాయలను విద్యార్థుల సమక్షంలో అందుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు అందరూ కష్టపడి మంచిగా చదువు కొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అలాగే సంస్థ ద్వారా అందిస్తున్న ఆరోగ్య సూత్రాలు, సందేశాలను విద్యార్థులు అందరూ పాటిస్తూ ప్రతిరోజు యోగ ధ్యానము చేస్తూ క్రమశిక్షణతో విద్యాభ్యాసం చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు శ్రీరామరాజు, వీర్రాజు, రామ కృష్ణ, శ్రీమతి సత్యవతి దంపతులు, రిటైర్డ్ అడిషనల్ పి ఆర్ ఓ వీరయ్య బోధన బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ది న్యూస్' మ్యాగజైన్‌ను ఆవిష్కరించిన ఐటీడీఏ పీవో రాహుల్..




భద్రాచలం జూలై 13 నిర్భయ వార్త ప్రతినిధి ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి, గిరిజన సంక్షేమ కార్యక్రమాలు, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో మీడియా కీలక పాత్ర పోషించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం తన ఛాంబర్ లో 'ది న్యూస్' మ్యాగజైన్‌ను న్యూస్ మేగజైన్ ప్రతినిధుల సమక్షంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మ్యాగజైన్‌లో ప్రచురితమైన "భద్రాచలం ట్రైబల్ టూరున్ష?రౌంది ప్రత్యేక కథనాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటిడిఏ పిఓ గా బాధ్యతలు చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తయినందున గిరిజన సంక్షేమానికి తాను చేసిన కృషికి న్యూస్ మేగజైన్లో స్టోరీ రూపంలో ప్రచురించడం చాలా సంతోషంగా ఉందని, గిరిజన విద్య, సంక్షేమం, ఉపాధి, క్రీడలు, సంస్కృతి పరిరక్షణతో పాటు ఏజెన్సీ ప్రాంతంలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో మ్యాగజైన్‌లు కీలక వేదికగా నిలుస్తాయని ఆయన అన్నారు. సమాజంలో జరుగుతున్న సానుకూల మార్పులతో పాటు ప్రజా సమస్యలు, వాటి పరిష్కార మార్గాలను బాధ్యతాయుతంగా ప్రజల దృష్టికి తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ప్రత్యేక కథనాన్ని ప్రచురించిన 'ది న్యూస్' మ్యాగజైన్ చీఫ్ ఎడిటర్ బాల్ రెడ్డి ను, కథనాన్ని సమగ్రంగా తీర్చిదిద్దిన మ్యాగజైన్ జిల్లా కరస్పాండెంట్ వాసును ఆయన అభినందించారు. ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి, గిరిజనుల ప్రగతికి సంబంధించిన అంశాలను విస్తృతంగా ప్రచారం చేయడం ద్వారా ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించవచ్చని అన్నారు

## 'పార్టీ పేరు మార్చుకున్న చరిత్ర మీకే దక్కింది'.. కేసీఆర్‌పై ఎంపీ చామల సెటైర్

హైదరాబాద్, జులై 13: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌పై ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. టికెట్ కోసం కొడుకు పేరు మార్చిన ఘనత కేసీఆ ర్ ది అంటూ వ్యాఖ్యానించారు. మంత్రి పదవి రాలే దనే కేసీఆర్ టీడీపీ నుంచి బయటకు వచ్చారన్నారు. పార్టీ పెట్టి ఎలక్షన్లు, కలెక్షన్లు చేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి రక్తదాహం, ధనదాహం, అధికార దాహం ఉందని విమర్శిం చారు. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు ఇంటికి పరిమితం చేశారన్నారు. తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఎంపీ తెలిపారు. విద్యార్థులను రెచ్చగొట్టి బలి దానాలకు కారణమైంది బీఆర్ఎస్ అంటూ ఆరోపిం చారు. పిట్ట కథలు చెప్పి కేసీఆర్ అధికారంలోకి వచ్చారని మండిపడ్డారు. కమీషన్లు దండుకోవడం తప్ప ఎకరానికి కూడా కేసీఆర్ నీళ్లు ఇవ్వలేదని వ్యాఖ్యానించారు. 'పార్టీ పేరు మార్చుకున్న చరిత్ర మీకే దక్కింది' అంటూ కేసీఆర్‌ను ఉద్దేశించి సెటైర్ విసిరారు. 2009లో కేటీఆర్ తెలంగాణ ఉద్య మంలోకి వచ్చినట్లు తెలిపారు. విద్యార్థులు, నిరుద్యోగులను కేసీఆర్ ఏనాడూ పట్టించుకోలేదన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలూ ఒక్కటే అని.. ఈటల రాజేందర్‌ను ఎంపీగా గెలిపించింది బీఆర్ఎస్ అంటూ చామలఆరోపణలు గుప్పించారు.

## జర్నలిస్టుల సంక్షేమ హామీలు వెంటనే అమలు చేయాలి

### టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా




మేడ్చల్ మల్కాజ్గిరి నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన సంక్షేమ హామీలను తక్షణమే అమలు చేయాలని, మీడియా స్వేచ్ఛను పరిరక్షించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర నాయకులు ఎస్.కె. సలీమా, గుమ్మడి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి బనావత్ రవి నాయక్, మేడ్చల్ నియోజకవర్గ కన్వీనర్ అంబాల విష్ణు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, హెల్త్ కార్డుల జారీ, జర్నలిస్టుల పిల్లలకు విద్యా ఫీజుల్లో రాయితీలు, ఇంటి స్థలాల కేటాయింపు తదితర హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జర్నలిస్టుల సమస్యలు, డిమాండ్లను వివరించిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా, నియోజకవర్గ ఇన్‌చార్జులు, నాయకులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు

# సాగు చేస్తున్న పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి.

## సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీ, అఖిలభారత ఐక్య రైతు సంగం ఆధ్వర్యంలో వినతి పత్రం.. మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు కెచ్చెల రంగారెడ్డి. డిమాండ్.



భద్రాచలం జులై 13 నిర్భయం వార్త ప్రతినిధిపోడుములకు పట్టాలు ఇవ్వాలని ఫారెస్ట్ దాడులు సాగు రైతులపై ఆపాలని ఐటీడీఏ పిఓకి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, రంగారెడ్డి మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి గిరిజనులు వలస ఆదివాసీలు ఇతర గిరిజన ఇతర పేదలు సాగు చేసుకుంటున్న పోడు పట్టాలు ఇవ్వాలని వారు అన్నారు. కొంతమందికి పట్టాలు రాకుండా రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని ఆసరా చేసుకొని ఫారెస్ట్ అధికారులు భూమిని లాక్కునే ప్రయత్నాలు చేస్తున్నారని ఫారెస్ట్ అధికారుల దాడుల నుంచి గిరిజన పేద రైతులని కాపాడాలని వారు వారన్నారు. ఫారెస్ట్ అధికారులు దాడులు చేసి పోడు సాగుదారులపై అక్రమ కేసులు పెడుతున్నారని గతంలో ఉన్న కేసుల్ని కొట్టివేయలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ములకలపల్లి మండలం చలమన్న నగర్ పాత గుండాలపాడు దమ్మపేట మండలం గుండుగులపల్లి,దురదపాడు, మొండివర్రె, అశ్వరావుపేట మండలంలో రాళ్లవాగు ఉడుములు బండ, దుమ్ముగూడెం మండలం గౌరారం నారాయణరావుపేట పెద్దర్లగూడెం గ్రామంలో ఎన్నో సంవత్సరాలుగా వ్యవసాయం తీసుకొని జీవిస్తున్న భూముల్లో అటవీ అధికారులు సాగుదారులను బలవంతంగా భూమి నుండి గెంటివేస్తూ ప్లాంటేషన్ వేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే జిల్లాలో అనేక ప్రాంతాలలో సర్వేలు నిర్వహించి భూముల్లో కూడా ఒక్కరిద్దరూ పట్టాలు లేవనే నిబంతో భూములను లాక్కొని ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు గుర్తు చేశారు. ఫారెస్ట్ అధికారులను అడ్డుకున్న వారిపై అక్రమాల కేసులు పెడుతున్నారని వారు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారులు రాకముందు పోడు భూములకు పట్టాలు ఇస్తామని హామీలు ఎన్నో ఇచ్చారు రాష్ట్ర ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడుస్తున్నా కనీసం పోడు సాగుదారులకు ఫారెస్ట్ లో దాడుల నుండి కాపాడులేని పరిస్థితిలో ప్రభుత్వం ఉందని ఇవన్నీ ప్రభుత్వానికి తెలిసే జరుగుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోడు చేస్తున్నటువంటి రైతుల్ని ఆదుకోవాలని పట్టాల లేని వారికిపట్టాలుఇచ్చి ఫారెస్ట్ దాడుల్ని నిలిపివేయాలని వారన్నారు. లేని ఎడల జిల్లాలో ఉన్నటువంటి పోడు సాగుదారులను ఐక్యం చేసి ఉద్యమిస్తామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్ద భిక్షం, అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్లపూడి రాము, జిల్లా అధ్యక్షులు బుర్ర వెంకన్న,కేచ్చేల కల్పన జాటోత్ కృష్ణ కంగాల కల్లన్నబానోతధర్మనాగేశ్వరరావు, వీరబాబు, రామారావు, లక్ష్మణరావు, ఆజాద్, దాసరి సాయన్న, మునిగేలా శివప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ

### పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



వైరా జూలై 13 నిర్భయవార్త రిపోర్టర్.జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , ఖమ్మం జిల్లా సుడా ఛైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఎంతో కీలకమైన కార్యక్రమమని అన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యాభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు.పాఠశాల విద్యార్థులందరూ ప్రభుత్వ సూచనల మేరకు నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని, తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతంగా, చైతన్యవంతంగా ఎదిగి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు

# అంకమ్మ చెరువుపై 'ప్రైవేట్' గద్దల వాలకం.. ఏజెన్సీ గిరిజన, మత్స్యకారుల హక్కుల హరణ!

## అనుమతులు లేని ప్రైవేట్ చేపల చెరువులతో 'పెద్ద చెరువు'కు పొంచి ఉన్న ముప్పు

అశ్వారావుపేట జూలై 13 (నిర్భయ వార్త జిల్లా ప్రతినిధి)శతాబ్దాల చరిత్ర గల అశ్వారావుపేట అంకమ్మ చెరువు అక్రమార్కుల స్వార్థానికి బలైపోతోంది. సర్వేనెంబర్ 249, చెరువు విస్తీర్ణం 239/13 కుంటల, ఆయకట్టు 1000 ఎకరాలకు పైగా ఈ చెరువు, నేడు ప్రైవేట్ వ్యక్తుల భూకబ్జాలు, అక్రమ నిర్మాణాల వల్ల రోజురోజుకూ కుంచించుకుపోతోంది. ఒకప్పుడు ఊరంతటికీ త్రాగునీరు, సాగునీరు అందించిన ఈ జలవనరు.. నేడు అక్రమాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారింది. అధికారుల నిమ్మకు నీరెత్తిన చందంగా వ్యవహరించడం వల్లే ఆయకట్టు చివరి భూములకు చుక్క నీరు అందక రైతులు అల్లాడిపోతున్నారు.






**నిబంధనలు ఉల్లంఘించి ప్రైవేట్ చేపల చెరువులు..**

చెరువు పరివాహక ప్రాంతాన్ని, సమీప భూములను ఆక్రమించుకుని కొంతమంది ప్రైవేట్ వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా, కనీసం గ్రామ పంచాయతీ పర్మిషన్ కూడా లేకుండా యథేచ్ఛగా ప్రైవేట్ చేపల చెరువులను నిర్మిస్తున్నారు. వాటి కోసం చెరువు పక్కనే భారీ బోర్లను ఏర్పాటు చేసి భూగర్భ జలాలను తోడేస్తున్నారు. ఈ ప్రైవేట్ చెరువుల్లో వాడుతున్న ప్రమాదకర రసాయనాలు, విష వ్యర్థాలు నేరుగా వచ్చి అంకమ్మ చెరువులో కలవడంతో ప్రధాన చెరువు జలాలు పూర్తిగా కలుషితమవుతున్నాయి,

**గిరిజన, మత్స్యకారుల పొట్ట గొడుతున్న అక్రమార్కులు**

ఈ ఏజెన్సీ ప్రాంతంలో ప్రకృతిపై, స్థానిక వనరులపై ఆధారపడి జీవించే గిరిజనులకు, మత్స్యకారులకు ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలను పంపిణీ చేస్తోంది. అయితే, ప్రైవేట్ వ్యక్తులు వదులుతున్న విష వ్యర్థాల వల్ల చెరువులోని చేపలు చనిపోతూ స్థానిక గిరిజన మత్స్యకార సొసైటీ సభ్యులు తీవ్రంగా నష్టపోతున్నారు. వారి శ్రమ, జీవనోపాధి అక్రమార్కుల పాలు కావడంతో గిరిజన కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వచ్చింది.

**రాజ్యాంగం, ఏజెన్సీ చట్టాలు కల్పించిన హక్కులు ఇవే!**

ఏజెన్సీ (షెడ్యూల్డ్) ప్రాంతాల్లోని సహజ వనరులపై స్థానిక గిరిజనులకు, మత్స్యకారులకు రాజ్యాంగం ప్రత్యేక రక్షణలు కల్పించింది,
5వ షెడ్యూల్ ఆ 'పెసా' చట్టం, ఏజెన్సీ ప్రాంతాల్లోని చెరువులు, మైనర్ జలవనరులపై పూర్తి హక్కులు స్థానిక గ్రామానికి, గిరిజనులకే ఉంటాయి. గ్రామసభ అనుమతి లేకుండా బయటి వ్యక్తులు ఇక్కడ ఎలాంటి వ్యాపారాలు లేదా ప్రైవేట్ చేపల చెరువులు పెట్టడానికి వీల్లేదు.త రాజ్యాంగం – ఆర్టికల్ 21, జీవించే హక్కులో భాగంగా స్వచ్ఛమైన నీరు పొందే హక్కు, తమ సాంప్రదాయ జీవనోపాధిని (చేపలు పట్టుకోవడం) కాపాడుకునే హక్కు గిరిజన మత్స్యకారులకు ఉంది. దీన్ని కాలరాసే అక్రమార్కులపై కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవచ్చు.ఆయకట్టు రైతుల హక్కులు, శతాబ్దాలుగా వస్తున్న సాగునీటి హక్కును అడ్డుకునేలా కాలువలను ధ్వంసం చేసినా, నీటిని మళ్లించినా ఐపీసీ చట్టాల ప్రకారం నేరం.హద్దులు తేల్చాలి, తక్షణమే రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారులు ఉమ్మడిగా సర్వే నిర్వహించి, చెరువు విస్తీర్ణాన్ని లెక్కగట్టి, స్పష్టమైన హద్దులు (ఖీూ) ఏర్పాటు చేయాలి.ప్రైవేట్ చెరువులపై నిషేధం, ఎలాంటి అనుమతులు లేకుండా ఏజెన్సీ నిబంధనలను ఉల్లంఘించి నిర్మించిన ప్రైవేట్ చేపల చెరువులను తక్షణమే తొలగించి, కాలుష్య కారకులపై క్రిమినల్ కేసులు పెట్టాలి.కాలువలు, తూముల మరమ్మతులు, దశాబ్దాలుగా పూడికతీయని అంకమ్మ చెరువులో పూడికతీత పనులు చేపట్టాలి. కుడి, ఎడమ కాల్వలను, తూములను వెంటనే బాగు చేసి ఆయకట్టు చివరి భూమి వరకు నీరు అందేలా చూడాలి. అశ్వారావుపేట, కేశప్పగూడెం, ఊట్లపల్లి గ్రామాల గిరిజన, గిరిజనేతర రైతుల ప్రయోజనాలను, మత్స్యకారుల బతుకులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అంకమ్మ చెరువును అక్రమార్కుల నుండి విడిపించాలని, రైతుల్ని కాపాడాలని కోరుచున్నాము.

## జర్నలిస్టుల సంక్షేమ హామీలు వెంటనే అమలు చేయాలి

### టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో మేడ్చల్ కలెక్టరేట్ ఎదుట ధర్నా




మేడ్చల్ మల్కాజ్గిరి నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన సంక్షేమ హామీలను తక్షణమే అమలు చేయాలని, మీడియా స్వేచ్ఛను పరిరక్షించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా సోమవారం మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ఎదుట టీడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. రాష్ట్ర నాయకులు ఎస్.కె. సలీమా, గుమ్మడి ప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మల్లేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి బనావత్ రవి నాయక్, మేడ్చల్ నియోజకవర్గ కన్వీనర్ అంబాల విష్ణు మాట్లాడుతూ, జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు వెంటనే అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలని, హెల్త్ కార్డుల జారీ, జర్నలిస్టుల పిల్లలకు విద్యా ఫీజుల్లో రాయితీలు, ఇంటి స్థలాల కేటాయింపు తదితర హామీల అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నా అనంతరం జర్నలిస్టుల సమస్యలు, డిమాండ్లను వివరించిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్‌కు సమర్పించారు. కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా, నియోజకవర్గ ఇన్‌చార్జులు, నాయకులు, పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ మను చౌదరి

### బీఎల్‌వోలకు పలు సూచనలు - సర్ ప్రక్రియపై క్షేత్రస్థాయి పరిశీలన



కుత్బుల్లాపూర్ నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియలో భాగంగా బీఎల్‌వోలు నిర్వహిస్తున్న ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ, స్వీకరణను మరింత వేగవంతం చేయాలని మేడ్చల్––మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి సూచించారు. సోమవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని సుభాష్‌నగర్ వార్డు కార్యాలయంలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ వెంకేష్ కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బీఎల్‌వోలు ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీతో పాటు పూరించిన ఫారాల స్వీకరణలో పూర్తి బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఫారాలు నింపే సమయంలో ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ, ప్రక్రియపై వారికి స్పష్టమైన అవగాహన కల్పించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను వేగవంతం చేస్తూనే స్వీకరించిన ఫారాలను వెంటనే డిజిటలైజేషన్ చేయాలని, అందుబాటులో లేని ఓటర్ల వివరాలను సంబంధిత సూపర్వైజర్లకు నివేదించాలని బీఎల్‌వోలకు సూచించారు. రోజువారీ లక్ష్యాలను సమర్థవంతంగా పూర్తి చేసే విధంగా అవసరమైన సూచనలు, మార్గదర్శకాలు అందించారు. అనంతరం కోంపల్లిలో కొనసాగుతున్న ఎన్యుమరేషన్, డిజిటలైజేషన్ ప్రక్రియలను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఓటర్లతో నేరుగా మాట్లాడి వారి సందేహాలను నివృత్తి చేస్తూ, ఎన్యుమరేషన్ ఫారాలను సక్రమంగా పూరించే విధానంపై అవగాహన కల్పించారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి.

**జర్నలిస్టుల సమస్య పరిష్కరించాలని టి డబ్ల్యూ జేఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా.**
**సమస్య పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కి వినతి.**



ఖమ్మం జూలై 13 నిర్భయవార్త రిపోర్టర్. : తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ సోమవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ఎదుట ధర్నా నిర్వహించారు. అర్హులైన జర్నలిస్టులందకు అక్కడేషన్ కార్డు మంజూరు చేయాలని, హెల్త్ కార్డులు, ఆర్టీసీ బస్సులో పాటు మెట్రో పాసులు ఉచితంగా అందించాలని, ఇండ్ల స్థలాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సయ్యద్ ఖదీర్, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కొంతమందికి అక్రిడేషన్ కార్డు పరిమితం చేయడం సరికాదని, అర్హులైన ప్రతి జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలని కోరారు. జర్నలిస్టుల సంక్షేమానికి సంబంధించిన పెండింగ్ సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జిల్లా కేంద్రంతో పాటు పలు మండలాల నుంచి పెద్ద సంఖ్యల జర్నలిస్టు పాల్గొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్కు సమర్పించారు.

# అక్రమ షెడ్డు నిర్మాణం: అధికారులకే సవాల్ విసురుతున్న యజమాని!





నాగారం జూలై 13 నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: ఘట్కేసర్ సర్కిల్ నాగారం డివిజన్ ఈస్ట్ గాంధీనగర్ లోని ప్రధాన రహదారి (మెయిన్ రోడ్) సమీపంలో నిబంధనలకు విరుద్ధంగా చేపడుతున్న అక్రమ షెడ్డు నిర్మాణం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా, నిబంధనలను తుంగలో తొక్కుతూ రహదారికి ఆనుకుని ఈ నిర్మాణాన్ని చేపడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

**అధికారులకు బహిరంగ సవాల్..**

ఈ అక్రమ నిర్మాణంపై స్థానికులు, సామాజిక కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేయగా, సదరు యజమాని తీవ్ర అహంకారపూరితంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తోంది. "నా ఇష్టం వచ్చినట్లు నేను షెడ్డు వేసుకుంటాను, మీరేం చేసుకుంటారో చేసుకోండి.. అధికారులు మాత్రం నన్ను ఏం చేయగలరు? అంటూ సదరు యజమాని బహిరంగంగానే సవాళ్లు విసురుతుండటం గమనార్హం. యజమాని వెనుక ఉన్న రాజకీయ లేదా ఇతర బలగాల అండతోనే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్న సదరు వ్యక్తిపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను, అధికారుల వ్యవస్థను కించపరిచేలా మాట్లాడుతున్న సదరు యజమాని తీరుపై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికైనా ఘట్కేసర్ సర్కిల్ ఉన్నతాధికారులు, టౌన్ ప్లానింగ్ సిబ్బంది తక్షణమే స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# షాబాద్ హంతకుడు రాజ్‌కుమార్ మృతి

రంగారెడ్డి జిల్లా, జులై 13 : రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో బాలిక సహా ఆరుగురిని అత్యంత దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఆ కేసు హంతకుడు రాజ్‌కుమార్ (హ్రష్టుఝుుూఎఎబంవస ఝుయ ఖబఝుతీ) మృతదేహం అతని మేనమామ ఊరు కొత్తూరు మండలం పంజర్లలో లభ్యమైనట్లు చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్ వెల్లడించారు. డీసీపీ తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తూరు సమీపంలోని ఓ వెంచర్‌లో అనుమానాస్పద స్థితిలో మృతదేహం కనిపించడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ మృతదేహం రాజ్‌కుమార్‌దేనని డీసీపీ ధ్రువీకరించారు. రాజ్‌కుమార్ పాయిజన్ సేవించి ఆత్మహత్య చేసుకున్నాడని డీసీపీ పేర్కొన్నారు. ఘటనాస్థలిలో పాయిజన్ బాటిల్ లభ్యమైందని తెలిపారు. ఆ ఆధారాలను సేకరించిన పోలీసులు అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలి..: సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట..

భద్రాచలం జూలై 13 నిర్భయ వార్త ప్రతినిధి : ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసి ఎన్యుమరేషన్ ఫారాలలో ఓటర్ల నమోదు తీరును భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట పరిశీలించి పలు సూచనలు అందించారు. సోమవారం భద్రాచలం పట్టణంలోని వెంకటేశ్వర కాలనీ మెడికల్ కాలనీ లలో ఇంటింటా చేపడుతున్న ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను సబ్ కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, వివరాల నమోదు, అవగాహన కల్పన తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి బూత్ లెవల్ అధికారులు (బీఎల్‌వోలు)తో మాట్లాడారు.కాలనీలలో ఇప్పటివరకు పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ ఫారాల వివరాలు, విధులు నిర్వహిస్తున్న బీఎల్‌వోల సంఖ్య, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలపై సబ్ కలెక్టర్ ఆరా తీశారు. సంబంధిత బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఫారాల పంపిణీతో పాటు ఓటర్లకు ఎన్ఐఆర్ ప్రక్రియపై అవగాహన కల్పిస్తూ నిర్ణీత గడువులోగా ఫారాల సేకరణ చేపడుతున్నట్లు సబ్ కలెక్టర్కు తెలిపారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు పూర్తి పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఇంటిని బీఎల్‌వోలు తప్పనిసరిగా సందర్శించి అర్హులైన ప్రతి ఓటరికి ఎన్యూమరేషన్ ఫారాలను అందజేయాలని, ఓటర్ల సందేహాలను నివృత్తి చేస్తూ పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఓటర్ల నుంచి ఎన్యూమరేషన్ ఫారాలను నిర్ణీత గడువులోగా స్వీకరించి, అందులోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు . అర్హులైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో నమోదయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి సత్వర పరిష్కారం చూపాలని, ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేసే ఈ కీలక కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని సబ్ కలెక్టర్ కోరారు. అధికారులు, బీఎల్‌వోలు పూర్తి బాధ్యతతో విధులు నిర్వహించి ఓటర్ల జాబితా సవరణను నిష్పక్షపాతంగా,





పారదర్శకంగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్వోలు సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రల పంపిణీ.

**పాల్గొన్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్.**



వైరా జూలై 13 నిర్భయవార్త రిపోర్టర్.: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా వైరా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , ఖమ్మం జిల్లా సుడా ఛైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ఎంతో కీలకమైన కార్యక్రమమని అన్నారు. చిన్నారులు ఆరోగ్యంగా ఉంటేనే విద్యాభ్యాసంలో మెరుగైన ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు. నులిపురుగుల వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, శారీరక ఎదుగుదల మందగించడం వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. పాఠశాల విద్యార్థులందరూ ప్రభుత్వ సూచనల మేరకు నులిపురుగుల నివారణ మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని, తల్లిదండ్రులు కూడా ఈ కార్యక్రమానికి సహకరించాలని కోరారు. పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, చేతులను శుభ్రంగా కడుక్కోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని సూచించారు. విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యతో పాటు ఆరోగ్య పరిరక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి ఆరోగ్యవంతంగా, చైతన్యవంతంగా ఎదిగి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వామి కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నులి పురుగుల నివారణతోనే ఆరోగ్యవంతమైన జీవితం.

**కారేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ మేదరి టోనీ.**



సింగరేణి జులై 13 నిర్భయవార్త రిపోర్టర్. నులి పురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు సింగరేణి మండల కేంద్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో వైద్య అధికారి డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. దానిలో భాగంగా కారేపల్లి గ్రామపంచాయతీలో ప్రభుత్వ హై స్కూల్, మోడల్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేయగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ టోనీ పాల్గొని స్వయంగా వారి చేతులతో అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదలను నిరోధించే సూక్ష్మజీవుల పరంగా జీవులు నులి పురుగులు ఇది పిల్లలు తీసుకున్న ఆహారం నుంచి పోషకాలను గ్రహించి వారిని శక్తిహీనులుగా మారుస్తాయని దీంతో పోషక లోపం, ఆకలి మందగించడం, కడుపులో నొప్పి, శక్తి హీనత వంటి సమస్యలు వస్తాయని ఒకటి నుండి 19 సంవత్సరాల వయసు ఉన్న పిల్లలు కొందరు పౌష్టికాహార లోపంతో బాధపడుతుంటే ఇంకొందరు నులిపురుగుల బారినపడి ఆరోగ్యం పాలవుతున్నారని చిన్న వయసులోనే పిల్లల్లో పురుగులను నివారిస్తే వ్యాధి నిరోధకత పెరిగి సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తయారవుతారని ఈ నేపథ్యంలో జాతీయ ఆర్థిక సంస్థ చిన్నారులు ఆరోగ్యకరమైన లక్షణాలు పెంపొందించేందుకు నులిపురుగులు నివారణకు మాత్రలు వేయడం జరిగిందని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులు శుభ్రత పాటించి వ్యాధి నుండి రక్షణ పొందచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైద్య అధికారి డాక్టర్ సురేష్, గ్రామ సర్పంచ్ టోనీ, ఉపసర్పంచ్ భాగ్యలక్ష్మి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**
**ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, జూలై 13 నిర్భయవార్త రిపోర్టర్.: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, ట్రైనీ అసిస్టెంట్ కలెక్టర్ పారస్ కుమార్ లతో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కూసుమంచి మండలం పాలేరు గ్రామానికి చెందిన ప్రజలు గ్రామ జనాభా అధికంగా ఉన్నందున తమ గ్రామానికి రెండవ రేషన్ దుకాణం మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం వందనం గ్రామానికి చెందిన అమర్లపూడి వసంత రాణి తాను ఇంటర్ చేశానని, ఖాళీగా ఉన్న ప్రీ ప్రైమరీ ఆయా పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకోగా మెరిట్ లిస్ట్ లో పేరు ఉన్నా కూడా పోస్ట్ రాలేదని, ఆయా పోస్ట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా విద్యాశాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. తల్లాడ మండలం గొల్లగూడెంకు చెందిన జి. సురేష్ తన కుమారుడు గుండ్ల సాత్విక్ కు వైరా బీసీ మహాత్మ జ్యోతి బాపూలే స్కూల్ నందు సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్సీఓ బీసీ సంక్షేమ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండలం గొల్లగూడెం గ్రామానికి చెందిన డి. ఉపేంద్ర తనకు బ్లాక్ ఫంగస్ వచ్చి కంటిచూపు పోయిందని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డీపీఎం, సదరంకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్ లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి అర్జీల పరిష్కారంలో జాప్యం ఉండొద్దు

**అధికారులకు అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ ఆదేశాలు**

మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖలకు వెంటనే పంపించి, జాప్యం లేకుండా పరిశీలించి సత్వర పరిష్కారం చూపాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డీఆర్వో మాలతి, అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డితో కలిసి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి మొత్తం 78 దరఖాస్తులను ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకంతో వ్యయప్రయాసలకు ఓర్చి ప్రజావాణికి వస్తారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టే బాధ్యత ప్రతి అధికారిపై ఉందన్నారు. అందిన ప్రతి దరఖాస్తును ప్రాధాన్యతగా తీసుకుని ఎలాంటి జాప్యం లేకుండా పరిష్కరించాలని సూచించారు. తిరస్కరించాల్సిన దరఖాస్తుల విషయంలో తిరస్కరణకు గల కారణాలను స్పష్టంగా, వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే స్వీకరించిన ప్రతి దరఖాస్తుపై చేపట్టిన చర్యల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.






## లెనిన్.. సెలబ్రేషన్స్ దాటి రియాలిటీ లోకి!

ఏ సినిమాకైనా ఓపెనింగ్ వీకెండ్ ఇచ్చే ఊపు ఒక ఎత్తు, ఆ తర్వాత వచ్చే సోమవారం ఎదురయ్యే అసలైన ఛాలెంజ్ మరో ఎత్తు. ఏ సినిమాకైనా ఓపెనింగ్ వీకెండ్ ఇచ్చే ఊపు ఒక ఎత్తు, ఆ తర్వాత వచ్చే సోమవారం ఎదురయ్యే అసలైన ఛాలెంజ్ మరో ఎత్తు. మొదటి మూడు రోజులు థియేటర్ల దగ్గర కనిపించే సందడి, ఫ్యాన్స్ హడావుడి వేరుగా ఉంటాయి. అఖిల్ లేటెస్ట్ మూవీ లెనిన్ తన మొదటి వీకెండ్ ని పూర్తిగా వాడుకుంది. ఐతే ఆరంభంలో వచ్చే భారీ వసూళ్ల జోరును పక్కన పెడితే, అసలైన బాక్సాఫీస్ జాతకం మాత్రం వర్కింగ్ డేస్ లోనే బయటపడుతుంది. 4 తెలుగు రాష్ట్రాల్లోని థియేటర్లలో ఆదివారం సాయంత్రం, రాత్రి ఆటలకు ప్రేక్షకులు బాగానే వచ్చారు. దీనివల్ల ప్రారంభంలో ఒక మంచి మొమెంటం దక్కిన మాట వాస్తవమే.



కాకపోతే ఈ జోష్ కేవలం శని, ఆదివారాల సెలవులకే పరిమితం కాకుండా వారంతం దాటిన తర్వాత కూడా థియేటర్లలో కంటిన్యూ అవ్వడం ముఖ్యం. అప్పుడే సినిమా కమర్షియల్ గా లాంగ్ రన్ లో ఏ రేంజ్ లో నిలబడుతుందనే దానికి ఒక పటిష్టమైన బేస్ దొరుకుతుంది. ప్రస్తుతం ట్రేడ్ సర్కిల్స్ లో నడుస్తున్న టాక్ ప్రకారం, ఈ రగ్గడ్ పీరియాడిక్ డ్రామాకు జనాల నుండి ఇంకాస్త బలమైన మౌత్ టాక్ సపోర్ట్ రావాల్సి ఉంది. కేవలం ఇండస్ట్రీ వర్గాల హడావుడి, ప్రమోషన్ల జోరుతోనే సరిపోదు. థియేటర్ కి వచ్చే సాధారణ ప్రేక్షకులు ఇచ్చే రిపోర్ట్స్ మాత్రమే సినిమా ఫేట్ ని డిసైడ్ చేస్తాయి. మారిన నేటి తరం అభిరుచులకు ఈ పల్లెటూరి పగ, ప్రతీకారాల కథ ఎంతవరకు కనెక్ట్ అవుతుందో చూడాలి. ఈ మూడు రోజుల రన్ లోనే అఖిల్ గత కొన్ని చిత్రాల లైఫ్ టైమ్ వసూళ్లను ఈ సినిమా దాటేసింది. అతని కెరీర్ లోనే ఇది ఒక భిన్నమైన బాక్సాఫీస్ గ్రాఫ్ ని చూపిస్తోంది. కానీ ఈ ప్రారంభపు వేగం రాబోయే రోజుల్లో కూడా ఇలాగే కంటిన్యూ అయితేనే బిజినెస్ పరంగా అందరూ సేఫ్ జోన్ లోకి వచ్చే అవకాశం ఉంటుంది. జస్ట్ ఓపెనింగ్స్ తోనే ఆడియన్స్ కంప్లీట్ గా సాటిస్ఫై అయ్యారని చెప్పలేం. లవ్ స్టోరీల ఇమేజ్ బౌండరీలను దాటి అఖిల్ చేసిన ఈ కొత్త మాస్ ప్రయత్నం ట్రేడ్ వర్గాల్లో ఒక ఆసక్తిని రేకెత్తించింది.

## బుట్టబొమ్మ ఈ లగ్జరీ అలవాటు ఖరీదు 1.5 కోట్లు!

ప్రతి క్షణాన్ని ఎంతో అద్భుతమైన ప్యాషన్ సెన్స్ తో జీవించే పూజ లైఫ్ స్టైల్ తమకు ఎంతో స్ఫూర్తిని ఇస్తోందంటూ ఫ్యాన్స్ క్రేజీ కామెంట్లు పెడుతున్నారు. టాలీవుడ్ బుట్టబొమ్మ పూజా హెగ్డేకు సోషల్ మీడియాలో ఉన్న ఫాలోయింగ్ ఎలాంటిదో తెలిసిందే. పోస్ట్ పెట్టిందంటే చాలు అది క్షణాల్లో వైరల్ అవుతుంటుంది. ఈ బ్యూటీ తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో షేర్ చేసిన కొన్ని ఫోటోలు, వీడియోల గ్లింప్స్ నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. తాజా పోస్ట్‌కు --యు జస్ట్ గోట్టా కీప్ ఇన్ లివిన్ , మ్యాన్ ఌ-×-ఎ-×-చీ-- (మనం కేవలం జీవితాన్ని ఆస్వాధిస్తూ బతకాలి) అనే ఒక పవర్‌ఫుల్ క్యాప్షన్‌ను జోడించింది. షేర్ చేసిన ఫోటోలకు తగ్గట్టుగానే ఈ లైన్స్, సరికొత్త షార్ట్ హెయిర్ లుక్ అభిమానుల హృదయాలను గెలుచుకుంటున్నాయి. ప్రతి క్షణాన్ని ఎంతో అద్భుతమైన ప్యాషన్ సెన్స్ తో జీవించే పూజ లైఫ్ స్టైల్ తమకు ఎంతో స్ఫూర్తిని ఇస్తోందంటూ ఫ్యాన్స్ క్రేజీ కామెంట్లు పెడుతున్నారు. బుట్టబొమ్మ కొటేషన్ చూడగానే... అభిరుచితో జీవించడం అనేది ఆర్భాటంగా ఉండదు..అది క్రమశిక్షణలో, చిన్న చిన్న ఆనందాలలో, మంచి సంగీతంలో, వర్షపు రోజులలో, మనం జీవించి ఉన్నామనే భావన కలిగించే క్షణాలలో వ్యక్తమవుతుంది. కొంతమంది జ్ఞాపకాలను పోస్ట్ చేస్తారు. కానీ మీరు క్షణాలను..చివరి స్లైడ్ తర్వాత కూడా ప్రజలు గుర్తుంచుకునే ఒక జ్ఞాపకంగా మార్చేస్తారు... అంటూ నెటిజనులు పూజాను ప్రశంసించారు. అయితే ఈ పోస్ట్‌లో అందరి దృష్టిని ఆకర్షించింది మాత్రం పూజా హెగ్డే ఇంట్లోని సరికొత్త విలాసవంతమైన ఆడియో మ్యూజిక్ సెటప్. హోమ్ థియేటర్, మ్యూజిక్ లవర్స్ (ఆడియోఫైల్స్) కలలుగనే అత్యంత ఖరీదైన గ్లోయింగ్ ట్యూబ్స్ కలిగిన మెకింతోష్ - ఇటాలియన్ ఉడ్‌వర్క్‌తో రూపొందిన సోనస్ ఫ్యాబర్ బ్రాండ్లకు సంబంధించిన వరల్డ్ క్లాస్ సౌండ్ సిస్టమ్‌ను తన ఇంట్లో ఏర్పాటు చేసుకుంది. ఈ హై-ఎండ్ మ్యూజిక్ సిస్టమ్ లైనప్ చూసి నెటిజన్లు.. టెక్ ప్రియులు ఒక్కసారిగా నోరెళ్లబెడుతున్నారు. ఈ క్రమంలోనే ఒక ఆడియో ఎక్స్‌పర్ట్ పూజా హెగ్డే హోమ్ మ్యూజిక్ సిస్టమ్‌లో ఉన్న ప్రతి పరికరం ఖరీదును లెక్కిస్తూ పెట్టిన కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాల ప్రకారం.. పూజ తన ఇంట్లో ఏర్పాటు చేసుకున్న సోనస్ ఫేబర్ హోమేజ్ వీవోఎక్స్ జి3 సెంటర్ స్పీకర్ ధర సుమారు 28 లక్షలు కాగా, సోనస్ ఫేబర్ హోమేజ్ వీవోఎక్స్ జి 5 ఫ్లోర్‌స్టాండర్స్ ధర సుమారు 63 లక్షలు. వీటితో పాటు అత్యంత శక్తివంతమైన మెకింతోష్ సి12000 ప్రీయాంప్ విలువ సుమారు 27 లక్షలుగా ఉంది.



మ్యూజిక్ సిస్టమ్‌లోని మిగిలిన పరికరాలైన మెకింతోష్ ఎంసీ830 మోనోబ్లాక్స్ ధర సుమారు 8 లక్షలు కాగా.. మెకింతోష్ లాబ్స్ ఎం.ఎక్స్ 180 ఏవీ ప్రాసెసర్ విలువ దాదాపు 26 లక్షలుగా ఉంది. ఈ లెక్కన పూజా హెగ్డే ఏర్పాటు చేసుకున్న ఈ లగ్జరీ ఆడియో సిస్టమ్ మొత్తం విలువ అక్షరాలా రూ. 1,53,00,000 (ఒక కోటి యాభై మూడు లక్షల రూపాయలు) కావడం విశేషం.


## అమెరికాలో అఖిల్ 'లెనిన్'కి మరో మైలురాయి !




యంగ్ హీరో అక్కినేని అఖిల్ -- దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) కలయికలో వచ్చిన సినిమా 'లెనిన్'. ప్రస్తుతం ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద భారీ విజృంభణ కొనసాగిస్తూనే ఉంది. రోజులు గడిచేకొద్దీ, ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి ఇంకా మెరుగైన స్పందన లభిస్తూ, వసూళు ఆకాశాన్ని అంటుతున్నాయి. మొదటి షో నుంచే వచ్చిన పాజిటివ్ టాక్ ఈ సినిమాకి బాగా ప్లస్ అయింది. దీంతో, ఈ చిత్రం ఇప్పుడు అమెరికా మార్కెట్‌లో కూడా మరో మైలురాయిని దాటింది. అక్కడ బాక్సాఫీస్ వద్ద సునాయాసంగా హాఫ్ -మిలియన్ డాలర్ల మార్కును సాధించి, అఖిల్ కెరీర్‌లోనే ఒక భారీ విజయంగా ఈ సినిమా నిలిచింది. ఇక రాబోయే కీలకమైన వారాంతపు రోజుల్లో ఈ చిత్రం తన బాక్సాఫీస్ పట్టును ఎంత బాగా కొనసాగిస్తుందో చూడాలి. ఇక ఈ చిత్రంలో సునీల్, బ్రహ్మాజీ, శివాజీ మరియు ఈశ్వరీ రావు వంటి సహాయ నటీనటులు ఉన్నారు.

## 'బాలయ్య'కి అన్నయ్యగా సీనియర్ హీరో ?

దర్శకుడు కొరటాల శివ దర్శకత్వంలో బాలయ్య బాబు హీరోగా ఓ సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. ఐతే, బాలీవుడ్ సీనియర్ హీరో సంజయ్ దత్ ఓ కీలక పాత్రలో నటించబోతున్నట్టు తెలుస్తోంది. ఆయనది బాలయ్యకి అన్నయ్య పాత్ర అని.. కేవలం ఫ్లాష్ బ్యాక్ లో మాత్రమే సంజయ్ దత్ పాత్ర వస్తోందని టాక్ నడుస్తోంది. ఇక కొరటాల శివ సినిమా అనగానే.. కథ కంటే కూడా కథా నేపథ్యమే



ఎక్కువగా గుర్తుకొస్తోంది. ఇప్పటివరకు ఆయన తీసిన ప్రతి సినిమాలో బలమైన నేపథ్యం ఉంది.కాగా నేపథ్యం చుట్టూ.. ఆ ప్రాంతపు జీవన శైలిని సైతం కొరటాల, తన సినిమాలో చాలా బలంగా చూపిస్తారు. మరి ఇప్పుడు బాలయ్య బాబుతో చేస్తున్న సినిమా నేపథ్యం ఏమిటో చూడాలి. అన్నట్టు ఈ సినిమాలో ఫ్యామిలీ ఎమోషన్స్ ప్రధానంగా ఉంటాయని తెలుస్తోంది. స్టోరీ కూడా ప్రత్యేకంగా ఉంటుందట. దేవర తర్వాత కొరటాల శివ చేస్తున్న సినిమా కావడంతో.. కథ పై కొరటాల బాగా కసరత్తులు చేశారట. కాగా సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## మనవరాలి చేతుల మీదుగా.. నింగి కేగిన జానకమ్మ!




దక్షిణాది సహా.. అనేక భాషల్లో తన గాత్రమాధుర్యం ద్వారా వీనుల విందు చేసిన గాన కోకిల ఎస్ జానకి.. అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. దక్షిణాది సహా.. అనేక భాషల్లో తన గాత్రమాధుర్యం ద్వారా వీనుల విందు చేసిన గాన కోకిల ఎస్ జానకి.. అంత్యక్రియలు ఆదివారం సాయంత్రం ముగిశాయి. ఆమె కుమార్తె కూతురు అప్సర చేతుల మీదుగా జానకి గగనలోకానికి తరలిపోయారు. కర్ణాటకలోని మైసూరులో ఉన్న అపోలో ఆసుపత్రిలో శనివారం రాత్రి అనారోగ్య కారణాలతో 88 ఏళ్ల జానకి తుది శ్వాస విడిచారు. ఈ వార్త.. అశేష సంగీత అభిమానులను కన్నీటి పర్యంతం చేసింది. ప్రధాని నుంచి ముఖ్యమంత్రుల వరకు జానకి కి నివాళులర్పించారు. ఇసకేస్తే రాలనంత! మైసూరులోని మహారాజా కళాశాల ప్రాంగణంలో ఉన్న మైదానంలో ఆదివారం ఉదయం నుంచి జానకి పార్థివ దేహాన్ని అభిమానుల సందర్శనార్థం ఉంచారు. ఈ సందర్భంగా తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ చిత్రసీమల నుంచి అనేక మంది అభిమానులు, సంగీత దర్శకులు, గాయకులు తరలి వెళ్లి.. జానకికి కడసారి వీడ్కోలు పలికారు. ఆమె స్మృతులను నెమరువేసుకున్నారు. ప్రముఖ గాయని చిత్ర.. కన్నీటి పర్యంతమయ్యారు. అనంతరం.. కర్ణాటక ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో జానకి అంత్యక్రియలకు ఏర్పాట్లు చేసింది. పోలీసులు బ్యాండు మేళం నడుమ జానకి కుమార్తె కూతురు అప్సర విద్యుల అమ్మమ్మకు చివరి కార్యక్రమాలు నిర్వహించారు. హిందూ సంప్రదాయంలో జరిగిన అంతిమసంస్కారాలకు కర్ణాటక ప్రభుత్వం తరఫున పలువురు మంత్రులు హాజరయ్యారై.. జానకమ్మ గౌరవార్థం పుష్పగుచ్చాలు ఉంచి నివాళులర్పించారు. అనేక మధురానుభూతులు.. పలు రాష్ట్రాలకు చెందిన సంగీత దర్శకులు, ప్రముఖ నటులు.. జానకమ్మతో తమకు ఉన్న మధురానుభూతులను సోషల్ మీడియా వేదికగా పంచుకున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు ఇసైజ్ఞాని ఇళయ రాజా ఓ వీడియో విడుదల చేశారు. జానకమ్మ తో తనకు ఉన్న అనుబంధాన్ని ప్రత్యేకంగా గుర్తు చేసుకున్నారు. అలానే.. మలయాళ సంగీత రంగానికి చెందిన ప్రముఖులు కూడా వీడియోలు విడుదల చేసి తమ మధురానుభూతులు ఎల్లవేళలా నిలిచి ఉంటాయని పేర్కొన్నారు.



## ఇన్ని రోజులు ఈ అద్భుతమైన టాలెంట్‌ను ఎక్కడ దాచిపెట్టారండి?

అయితే ఉన్నత పదవుల్లో లేదా పెద్ద కుటుంబాల్లో ఉన్నవారు ఇలాంటి వినోదాత్మక రీల్స్ చేయడంపై సమాజంలో రెండు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి నందమూరి బాలకృష్ణ కుమార్తె తేజస్విని మతుకుమిల్లి ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసిన ఒక సరికొత్త డ్యాన్స్ రీల్ ప్రస్తుతం సోషల్ మీడియా వేదికలను విపరీతంగా ఊపేస్తోంది. ఎప్పుడూ హుందాగా, బిజినెస్ వ్యవహారాలు లేదా అధికారిక రాజకీయ కార్యక్రమాల్లో ఎంతో హుందాగా కనిపించే తేజస్విని... ఈసారి పూర్తిగా రూట్ మార్చి క్లాసికల్ - మాస్ స్టెప్పులతో అభిమానులను ఒక్కసారిగా ఆశ్చర్యపరిచారు. --ఈసారి కొంచెం కొత్తగా ప్రయత్నించాం, చాలా ఎంజాయ్ చేశాం-- అంటూ తేజస్విని భరత్ పెట్టిన క్యాప్షన్ ఆకట్టుకుంది. ప్రముఖ కొరియోగ్రాఫర్ భాను మాస్టర్ టీమ్ సారథ్యంలో ఈ అద్భుతమైన అవుట్‌పుట్ ఇవ్వడంపై నెటిజనులు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ వైరల్ వీడియో కింద కామెంట్లు- నెటిజన్ల విపరీతమైన స్పందనను నిశితంగా పరిశీలిస్తే ముఖ్యంగా మూడు అంశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. మొదటిది --ఇన్ని రోజులు ఈ అద్భుతమైన టాలెంట్‌ను ఎక్కడ దాచిపెట్టారండి?-- అంటూ సాధారణ అభిమానులు తీవ్రమైన సంభ్రమాశ్చర్యాలకు లోనవుతున్నారు.



రెండవది.. నందమూరి అభిమానులు వెంటనే రంగంలోకి దిగి.. --నటన, నృత్యం నందమూరి బ్లడ్‌లోనే ఉంది.. ఘట్టం ఏదైనా పాత్ర ఏదైనా మేము దిగేంతవరకే-- అంటూ బాలకృష్ణ పవర్‌ఫుల్ డైలాగులతో, --జై బాలయ్య-- నినాదాలతో కామెంట్ సెక్షన్‌ను హోరెత్తిస్తున్నారు. మూడవది... తేజస్విని ప్రదర్శించిన డ్యాన్స్ మూమెంట్స్ ఎంతో గ్రేస్‌ఫుల్‌గా.. ఒక ప్రొఫెషనల్ డ్యాన్సర్‌ను తలపించేలా ఉన్నాయని క్లాస్ ఆడియన్స్ సైతం ప్రశంసిస్తున్నారు. తేజస్వి గత డ్యాన్స్ క్లిప్ లకు కూడా అంతే గొప్ప స్పందన అభిమానుల నుంచి లభించింది. ఈ తరహా డ్యాన్స్ వీడియోలతో తేజస్విని మతుకుమిల్లి, ఆమె భర్త (విశాఖపట్నం ఎంపీ) ఎం. శ్రీభరత్ కలసి ప్రారంభించిన ఇన స్టాకు బోలెడంత మాస్ ఫాలోయింగ్ పెరుగుతోంది. రాజకీయ, వ్యాపార రంగాల్లో అత్యంత బిజీగా ఉండే సెలబ్రిటీలు ఇలా హఠాత్తుగా తమలోని కళాత్మక కోణాన్ని బయటపెట్టడం అనేది కేవలం ఒక వ్యక్తిగత సరదా మాత్రమే కాదు.. ఇది డిజిటల్ యుగంలో మారుతున్న ప్రజా సంబంధాల (పీఆర్) వ్యూహానికి ఒక స్పష్టమైన ఉదాహరణగా నిలుస్తోంది. ప్రస్తుత ఆధునిక కాలంలో రాజకీయ, వ్యాపార లేదా సామాజిక రంగాల్లో ఉన్నత స్థానాల్లో ఉండే ప్రముఖులు సాధారణ ప్రజలకు.. ముఖ్యంగా సరికొత్త యువతకు దగ్గరవ్వడానికి సోషల్ మీడియా వేదికలను ఒక శక్తివంతమైన సాధనంగా వాడుకుంటున్నారు. పూర్వం లీడర్లు లేదా వారి కుటుంబ సభ్యులు అంటే కేవలం వేదికలపై గంభీరమైన ప్రసంగాలు.. అధికారిక సమావేశాలకే పరిమితమనే భావన ఉండేది. కానీ నేటి తరం మాత్రం తాము కూడా అందరిలాంటి మనుషులమేనని... తమకూ కళలపై బలమైన అభిరుచి ఉందని నిరూపించుకుంటూ ప్రజలతో నేరుగా కనెక్ట్ అవుతున్నారు. అయితే ఉన్నత పదవుల్లో లేదా పెద్ద కుటుంబాల్లో ఉన్నవారు ఇలాంటి వినోదాత్మక రీల్స్ చేయడంపై సమాజంలో రెండు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సాంప్రదాయ అభిమానులు..

పాత తరం వారు ఎల్లప్పుడూ ఒక నిర్దిష్టమైన గాంభీర్యాన్ని, హుందాతనాన్ని ఆశిస్తూ..ఇలాంటి పబ్లిక్ ప్రదర్శనల వల్ల వారి సామాజిక ఇమేజ్‌లోని సీరియస్‌నెస్ ఎక్కడైనా తగ్గుతుందేమోనని కొంత ఆందోళన చెందుతుంటారు.

# ఎన్‌సీఎస్‌సీ ద్వారా గత రెండేళ్లలో పరిష్కారమైన కేసులు 60 వేల పైమాటే

## ఎన్‌సీఎస్‌సీ ఛైర్మన్ శ్రీ కిషోర్ మక్వానా




హైదరాబాద్ జులై 13 నిర్భయవార్త స్పెషల్ కరోస్పాండంట్ : గడచిన రెండేళ్ల కాలంలో 60,000కు పైగా కేసులను పరిష్కరించి జాతీయ షెడ్యూల్ కులాల కమిషన్ (ఎన్‌సీఎస్‌సీ) చరిత్ర సృష్టించిందని ఎన్‌సీఎస్‌సీ ఛైర్మన్ శ్రీ కిషోర్ మక్వానా అన్నారు. ఈ రోజు హైదరాబాద్ కవాడిగూడలో ఉన్న సీజీవో టవర్స్‌లో ఆధునికీకరించిన కమిషన్ రాష్ట్ర కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీఎస్‌సీ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాంచందర్, ఎన్‌సీఎస్‌సీ కార్యదర్శి శ్రీ గుడే శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్‌సీఎస్‌సీ ఛైర్మన్ మాట్లాడుతూ.. అణగారిన వర్గాలకు న్యాయాన్ని అందించేందుకు, వారి హక్కులను పరరక్షించేందుకు దేశవ్యాప్తంగా ఉన్న ఎన్‌సీఎస్‌సీ కార్యాలయాలు కృషి చేస్తున్నాయని తెలియజేశారు. రాజ్యాంగంలోని 338 అధికరణకు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా కమిషన్ పనిచేస్తోందని తెలియజేశారు. గత 75 ఏళ్లుగా షెడ్యూలు కులాల హక్కుల పరిరక్షణకూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కమిషన్ అవిశ్రాంతంగా కృషి చేస్తోందని వెల్లడించారు. దేశవ్యాప్తంగా గడచిన రెండేళ్లలో 60,000కు పైగా కేసులను పరిష్కరించామనీ, ఇది కమిషన్ చరిత్రలోనే అత్యధికమని ఆయన తెలియజేశారు. వికసిత్ భారత్ లక్ష్యాన్ని సాధించడంలో న్యాయం, సమానత్వం, సౌభ్రాతృత్వం, హక్కుల రక్షణ ముఖ్యమైన అంశాలని ఛైర్మన్ స్పష్టం చేశారు. ప్రతి ఫిర్యాదుదారునికి సకాలంలో న్యాయం అందించాలనే డాక్టర్ అంబేద్కర్ కలను సాకారం చేసేందుకు కమిషన్ కట్టుబడి ఉంటుందని చెప్పారు. జవాబుదారీతనాన్ని పెంచేందుకు కమిషన్లో అమలు చేస్తున్న బలమైన, చట్టపరమైన యంత్రాంగాల గురించి ఎన్‌సీఎస్‌సీ సభ్యులు శ్రీ వడ్డేపల్లి రాంచందర్ వివరించారు. అవసరమైనప్పుడు నోటీసులను, సమన్లను జారీ చేయడానికీ, ఆదేశాలను పాటించని పక్షంలో కఠిన చర్యలు తీసుకోవడానికీ ఎన్‌సీఎస్‌సీకి పూర్తి అధికారాలున్నాయని ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ-ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రస్తుతం అందుతున్న ఆర్థిక సాయం గురించి మాట్లాడుతూ.. ఎంఎస్ఎంఈ అభివృద్ధికి, అణగారిన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యమివ్వాలని ప్రజా ప్రతినిధులు, విధాన రూపకర్తలను ఆయన కోరారు. సమస్యలను పరిష్కరించడంలో, సమగ్రాభివృద్ధిని ప్రోత్సహించడంలో ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు కమిషన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఫిర్యాదు పరిష్కారంలో జాప్యాన్ని తొలగించడానికీ, సామర్థ్యాన్ని విస్తరించడానికీ డిజిటల్ సాధనాలను, ఆధునిక మౌలిక వసతులను ఉపయోగించుకొనేందుకు కమిషన్ కట్టుబడి ఉందని ఎన్‌సీఎస్‌సీ కార్యదర్శి గుడే శ్రీనివాస్ తెలియజేశారు. అసలైన లబ్ధిదారులకు ప్రయోజనాలు, చట్టపరమైన రక్షణ అందించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల మధ్య విస్తృత సహకారం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రాంతీయ శాఖ పనితీరు గురించి ఎన్‌సీఎస్‌సీ రాష్ట్ర కార్యాలయం డైరెక్టర్ డాక్టర్ జీ సునీల్ కుమార్ బాబు వివరించారు. 2024--2026 మధ్య కాలంలో అత్యుతమ పనితీరు కనబరిచిన శాఖల్లో హైదరాబాద్ ఒకటని ఆయన వెల్లడించారు. ఈ సమీక్షా కాలంలో 10,853 ఫిర్యాదులను పరిష్కరించి.. రాజ్యాంగ హక్కులను పరిరక్షించడడంలో హైదరాబాద్ కార్యాలయం కీలకపాత్ర పోషించింది. అదేవిధంగా షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగల (అట్రాసిటీ నిరోధక) చట్టంలోని నిబంధనల ప్రకారం బాధితులకు రూ.33.80 కోట్ల నష్టపరిహారాన్ని అందజేసింది. షెడ్యూలు కులాల హక్కుల తీవ్ర ఉల్లంఘనలకు సంబంధించిన 177 సుమోటో కేసులను నమోదు చేయడంతో పాటు, ఫిర్యాదుదారులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులతో 127 చట్టబద్ధమైన విచారణలను కూడా నిర్వహించింది.

# కలెక్టర్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలి

### తెలంగాణ రైతు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 21వ విడత అన్నదాన కార్యక్రమం



మేడ్చల్ మల్కాజ్గిరి నిర్భయవార్త జిల్లా ప్రతినిధి: కలెక్టర్ కార్యాలయం వద్ద సాధ్యమైనంత త్వరగా ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ రైతు పరిరక్షణ సమితి అధ్యక్షురాలు ఇంద్రపాల భవాని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం వద్ద సమితి ఆధ్వర్యంలో 21వ విడత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భవాని మాట్లాడుతూ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రతిరోజూ వందలాది మంది ప్రజలు వివిధ పనుల నిమిత్తం కలెక్టర్ కార్యాలయానికి వస్తుంటారని తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన వారు బయట అధిక ధరలకు భోజనం చేయలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. అలాంటి వారి అవసరాలను దృష్టిలో ఉంచుకుని కలెక్టర్ కార్యాలయం వద్ద ఇందిరమ్మ క్యాంటీన్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 21వ విడత అన్నదాన కార్యక్రమానికి సహకరించిన మేడ్చల్ నియోజకవర్గ తెలుగు యువత నాయకులు రెపన్ లక్ష్మణ్‌కు తెలంగాణ రైతు పరిరక్షణ సమితి తరఫున ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ జనరల్ సెక్రటరీ ఇంద్రపాల సత్యనారాయణ, దావత్ అరుణ్ కుమార్, అంబాల విష్ణు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తిమ్మరావుపేట నుండి ఇల్లందుకు డబల్ రోడ్డు

### ప్రజలతో మమేకమైన నేత గుమ్మడి నర్సన్న - ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్

సింగరేణి జూలై 13 నిర్భయవార్త రిపోర్టర్.: తిమ్మరావుపేట నుండి చీమలపాడు మీదిగా ఇల్లందు ఆర్ అండ్ బీ రోడ్డు వరకు రూ.76 కోట్లతో డబల్ రోడ్డు నిర్మాణంకు ప్రతిపాధనలు ముఖ్యమంత్రికి ఇచ్చినట్లు వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ తెలిపారు. సోమవారం కారేపల్లి మండలం పర్యటించిన వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ టేకులగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంబోత్సవానికి వచ్చారు. ఈసందర్భంగా ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్యను కలిసి ఆయనతో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఇల్లందులో హాస్టల్ లో చదువుకున్నానన్నారు. ప్రజలతో మమేకమై ప్రజల కోసం పోరాడిన నేత గుమ్మడి నర్సయ్య అని కొనియాడారు.


INDIAN NAVY
COMBAT READY COHESIVE AATMANIRBHAR







JOIN AS SHORT SERVICE COMMISSION OFFICERS FOR VARIOUS ENTRIES
COURSE COMMENCING - JUN 2027 (AT 27)

Scan this QR Code to Apply Online

Online applications are invited from unmarried men & women candidates for grant of Short Service Commission in Executive, Education and Technical Branches at Indian Naval Academy (INA), Ezhimala, Kerala.

DATE OF OPENING – 25 JUN 26 | LAST DATE FOR ONLINE APPLICATION – 27 JUL 26

EMPLOYMENT NEWS DATED 27 JUNE 2026

| Branch / Cadre | Vacancies | Gender |
|---|---|---|
| Executive Branch {GS(X)}/Hydro Cadre} | 90 (including 10 Hydro) | Men and Women {maximum of 10 vacancies in GS (X) and 02 vacancies in Hydro for women} |
| Pilot | 25 | Men and Women (maximum of 03 vacancies for women) |
| Naval Air Operation Officer (Observers) | 18 | Men and Women (maximum of 03 vacancies for women) |
| Air Traffic Controller | 15 | Men and Women |
| Logistics | 10 | Men and Women (maximum of 02 vacancies for women) |
| Naval Armament Inspectorate Cadre (NAIC) | 14 | Men and Women |
| Education | 13 | Men and Women |
| Engineering Branch {General Service (GS)} | 24 | Men and Women (maximum of 04 vacancies for women) |
| Submarine Tech Engineering | 08 | Only for Men |
| Electrical Branch {General Service (GS)} | 32 | Men and Women (maximum of 05 vacancies for women) |
| Submarine Tech Electrical | 08 | Only for Men |
| Naval Constructor | 18 | Men and Women |

CBC 10701/13/0016/2627

For eligibility criteria and details visit www.joinindiannavy.gov.in

Safeguarding Seas for a Viksit Samriddha Bharat


Edited, Printed, Published and Owned by Bavanari Ravi kumar. Printed at M/s Manikanta Enterprises, H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Published at H.No.4-207/12, Balaji Enclave, Jillelguda Village, Saroornagar Mandal, Dist.Rangareddi, Telangana State. Editor: Bavanari Ravi Kumar. RNI No.TELTEL/2014/55197